


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఆదిలాబాద్

## మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

గురువారం 23 జూలై 2026 | పేజీలు : 8


# ఐఐఐటీ విద్యార్థులకు ఉపాధి కల్పన లక్ష్యంగా నాణ్యమైన విద్యాబోధన సాగాలి



ఐఐఐటి విద్యార్థులు విద్య పూర్తిచేసి బయటకు వెళ్లే నాటికే మెరుగైన ఉద్యోగ అవకాశాలు పొందేలా నైపుణ్యాభివృద్ధి ఆధారిత విద్యాబోధన చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టర్ బాసర ఐఐఐటి క్యాంపస్‌ను సందర్శించి, విశ్వవిద్యాలయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, పరిశ్రమలకు అవసరమైన సామర్థ్యాలను పెంపొందించేలా విద్యా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ఆధునిక సాంకేతికతను సమర్థంగా వినియోగించి, విద్యార్థులను జాతీయ, అంతర్జాతీయ సంస్థల్లో ఉద్యోగాలకు పోటీపడే స్థాయికి తీర్చిదిద్దాలని తెలిపారు.విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల సమస్యలు ఏవైనా దృష్టికి వచ్చిన వెంటనే స్పందించి పరిష్కరించాలని సూచించారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి



మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

కస్తూరిబా పాఠశాల, తహసీల్దార్ కార్యాలయాలు, భూభారతి

దరఖాస్తులు, సింగరేణి ఓపెన్‌కాస్ట్ స్థలాలను పరిశీలన

# ప్లాంట్ ప్రభావిత గ్రామాల ఆరోగ్యంపై సింగరేణి దృష్టి

## ఇందారంలో ఉచిత వైద్య శిబిరం

## 57 మందికి వైద్య సేవలు



# ప్రజాస్వామ్యంపై గౌరవం లేని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ

బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్



# ఇమ్యునైజేషన్ కార్యక్రమంలో అన్ని నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

## ఆరోగ్య సిబ్బంది నిర్దేశిత మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలి

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి



**మంచిర్యాల, 22, జూలై (ప్రజాజ్యోతి):**జిల్లాలో నిర్వహిస్తున్న సాధారణ వ్యాక్సినేషన్ (ఇమ్యునైజేషన్) కార్యక్రమాన్ని నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా నిర్వహించేందుకు అన్ని ఆరోగ్య కేంద్రాల్లో నిర్దేశించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి సూచించారు. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఇతర ఆరోగ్య సిబ్బంది జాతీయ ఇమ్యునైజేషన్ కార్యక్రమం (యూఐపీ) మార్గదర్శకాల ప్రకారం ప్రతి సెషన్‌ను నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి వ్యాక్సినేషన్ సెషన్‌కు నాలుగు కండీషన్డ్ ఐస్ ప్యాక్స్‌తో కూడిన వ్యాక్సిన్ క్యారియర్, డ్యూ లిస్ట్, అన్ని రకాల వ్యాక్సిన్లు (యాంటీజెన్లు), వాటికి సంబంధించిన డైల్యూయెంట్లు తప్పనిసరిగా తీసుకెళ్లాలని తెలిపారు. డ్యూ పిల్లలు లేకపోయినా సెషన్‌ను నిర్వహించాలని, వ్యాక్సిన్లు, డైల్యూయెంట్ల గడువు తేదీలను తప్పనిసరిగా పరిశీలించి, వ్యాక్సిన్‌లను జిప్పర్ బ్యాగ్‌లో భద్రంగా తీసుకెళ్లాలని సూచించారు. ప్రతి సెషన్‌ను ఉదయం 9 గంటలలోపు ప్రారంభించి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించాలని, సెషన్ సమయంలో ఎలాంటి ట్యాబ్లెట్‌లను ఉపయోగించరాదని పేర్కొన్నారు. అవసరమైతే ప్యారాసెటమాల్ సిరప్ లేదా డ్రాప్స్ మాత్రమే వినియోగించాలని తెలిపారు. డ్యూ లిస్ట్ రిజిస్టర్, యూఐపీ సెషన్ రిజిస్టర్‌ను తప్పనిసరిగా నిర్వహించాలని, 0 నుంచి 2 సంవత్సరాల పిల్లల జాబితా ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తల వద్ద ఎప్పటికప్పుడు నవీకరించబడి ఉండాలని సూచించారు. పనిచేసే హబ్ కట్టర్‌తో పాటు రెడ్, బ్లాక్ వ్యర్థాల కవర్లు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రతి సెషన్ కేంద్రంలో అనాఫైలాక్సిస్ కిట్ తప్పనిసరిగా ఉండాలని, అందులో గడువు ముగియని మూడు అడ్రినాలిన్ ఇంజెక్షన్లు, మూడు కాటన్ స్వాబ్‌లు, మూడు ఇన్సులిన్ లేదా ట్యూబర్క్యులిన్ సిరంజీలు ఉండాలని తెలిపారు. అలాగే వైద్యాధికారి సంతకంతో కూడిన ధ్రువీకరణ పత్రం కూడా ఉండాలని సూచించారు. ఓపెన్ వయల్ పాలసీని కచ్చితంగా అమలు చేయాలని పేర్కొంటూ, డీపీటీ, పెంటావేలెంట్, టీడీ, ఓపీవీ, ఐపీవీ, జేఈ వ్యాక్సిన్‌లను తెరిచిన వెంటనే తేదీ, సమయాన్ని నమోదు చేయాలని తెలిపారు. బీసీజీ, ఎంఆర్, రోటావైరస్ వ్యాక్సిన్లు ఓపెన్ వయల్ పాలసీ పరిధిలోకి రావని, డైల్యూయెంట్ కలిపిన తర్వాత నాలుగు గంటల్లోపు వినియోగించాలని సూచించారు. విటమిన్--ఏ సీసాను తెరిచిన వెంటనే తేదీ, సమయాన్ని నమోదు చేసి ఎనిమిది వారాల్లోపు వినియోగించాలని తెలిపారు. వ్యాక్సినేషన్‌కు వచ్చిన ప్రతి తల్లిదండ్రికి ఆరు ముఖ్యమైన సందేశాలను తప్పనిసరిగా వివరించాలని సూచించారు. ఏ వ్యాక్సిన్ ఇస్తున్నామో, దాని వల్ల ఏ వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుందో, వ్యాక్సిన్ అనంతరం కలిగే సాధారణ దుష్ప్రభావాలు, వాటికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తదుపరి డోస్ ఎప్పుడు, ఎక్కడ తీసుకోవాలో, ఎంసీపీ కార్డును ప్రతి సందర్శనకు తీసుకురావాల్సిన అవసరం, చేతుల పరిశుభ్రత, ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలే శిశువుకు ఉత్తమ ఆహారమనే విషయాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. వ్యాక్సినేషన్ అనంతరం లబ్ధిదారులను కనీసం 30 నిమిషాల పాటు సెషన్ కేంద్రంలోనే పరిశీలనలో ఉంచాలని, అనంతరం ఎంసీహెచ్ రిజిస్టర్‌తో పాటు యూ-విన్ పోర్టల్‌లో వెంటనే నమోదు చేయాలని సూచించారు. ఇమ్యునైజేషన్ కార్యక్రమంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి ఆరోగ్య కార్యకర్త బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి తెలిపారు. జిల్లాలోని అన్ని ఆరోగ్య సంస్థల్లో ఈ నిబంధనలను తప్పనిసరిగా అమలు చేసి, ప్రతి చిన్నారికి సకాలంలో పూర్తి స్థాయి టీకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## విద్యుత్ ఆర్టిజన్ ఉద్యోగుల అక్రమ అరెస్టులను ఖండించిన సిఐటియు

### రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసి అరెస్టు చేసిన ఉద్యోగులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్




**మంచిర్యాల, 22, జూలై (ప్రజాజ్యోతి):** విద్యుత్ ఆర్టిజన్ జేఏసీ నాయకులు, ఉద్యోగులపై జరిగిన అక్రమ అరెస్టులను సిఐటియు మంచిర్యాల జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఆర్టిజన్ ఉద్యోగులకు గతంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, అరెస్టు చేసిన ఉద్యోగులను తక్షణమే విడుదల చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో మంచిర్యాల పట్టణ పోలీస్ స్టేషన్‌లో నిన్న అర్ధరాత్రి అరెస్టు చేసిన విద్యుత్ ఆర్టిజన్ ఉద్యోగులను పరామర్శించిన అనంతరం ఆయన మాట్లాడారు. విద్యుత్ ఆర్టిజన్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం గతంలో నిరవధిక సమ్మె నిర్వహించగా, అప్పట్లో రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిందన్నారు. అయితే ఇప్పటి వరకు ఆ హామీలను అమలు చేయకపోవడంతో విద్యుత్ ఆర్టిజన్ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో "ఛలో హైదరాబాద్" ధర్నాకు పిలుపునిచ్చారని తెలిపారు. ధర్నాలో పాల్గొనకుండా అడ్డుకునేందుకు పోలీసులు నిన్న అర్ధరాత్రి నుంచి ఉద్యోగుల ఇళ్లకు వెళ్లి వారిని అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించడం ప్రజాస్వామ్య విరుద్ధమని రంజిత్ కుమార్ విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలును కోరితే ఉద్యోగులను అక్రమ అరెస్టులతో భయభ్రాంతులకు గురిచేయడం తగదన్నారు. మంచిర్యాల పోలీస్ స్టేషన్‌లో అరెస్టు చేసిన వారిలో మంచిర్యాల జిల్లా ఆర్టిజన్ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ పసుల తిరుపతి, జేఏసీ కో-కన్వీనర్ చందం వెంకటేష్, ఆర్టిజన్ ఉద్యోగి అనిల్ ఉన్నారని తెలిపారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను అణచివేయలేరని స్పష్టం చేసిన రంజిత్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి విద్యుత్ ఆర్టిజన్ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యుత్ ఆర్టిజన్ ఉద్యోగుల జేఏసీ చేపట్టే ఉద్యమాలకు సిఐటియు సంపూర్ణ మద్దతు అందిస్తుందని తెలిపారు.

## ఘనంగా జాతీయ పతాక స్వీకరణ దినోత్సవం



**జన్నారం,జూలై22(ప్రజాజ్యోతి)** జన్నారం మండల కేంద్రంలోని శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో జన్నారం,దండేపెల్లి లయన్స్ క్లబ్ లు సంయుక్తంగా బుధవారం రోజు జాతీయ పతాక స్వీకరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాక స్వీకరణ దినోత్సవ సందర్భంగా శ్రీకృష్ణవేణి పాఠశాల విద్యార్థులతో కలిసి వంద మీటర్ల జాతీయ జెండాతో భారీ ర్యాలీ నిర్వహించి భారత జాతీయ పతాక చరిత్ర ప్రాముఖ్యత గౌరవం గురించి విద్యార్థులకు వివరించారు. 1947 జూలై 22న రాజ్యాంగ సభ భారత త్రివర్ణ పథకాన్ని జాతీయ పతాకంగా అధికారికంగా ఆమోదించిన చారిత్రక దినాన్ని పురస్కరించుకొని ప్రతి భారతీయుడు జాతీయ పతాకాన్ని గౌరవించడం తన బాధ్యత అని తెలియజేశారు. శ్రీ కృష్ణవేణి పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో లయన్స్ రీజియన్ సెక్రటరీ డా. కస్తూరి సతీష్ కుమార్, జోన్ చైర్పర్సన్ లయన్ మాదంశెట్టి మల్లికార్జున్, లయన్స్ క్లబ్ ఆఫ్ జన్నారం ప్రెసిడెంట్ బండారి మారుతి రాజ్ ,సెక్రెటరీ గోలి రాము, ట్రెజరర్ రామ్ సింగ్ , కేబినెట్ సభ్యులు అంజిత్ రావు, అన్నం సత్యనారాయణ లయన్స్ క్లబ్ సభ్యులు మరియు పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల

**ప్రతీ ఫిర్యాదు పై తక్షణ స్పందన**

**బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జూలై 22 ,( ప్రజాజ్యోతి ).** నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఈరోజు భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా భైంసా సబ్‌డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన అర్జీదారుల ఫిర్యాదులను స్వీకరించి, ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించారు.ఫిర్యాదు దారుల ఎదుటే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, బాధితులకు చట్టపరంగా అవసరమైన సహాయాన్ని వెంటనే అందించాలని సూచించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

**కుటుంబ వివాదాల పరిష్కారంలో 'షీ టీం' పాత్ర**

ఈ కార్యక్రమంలో వచ్చిన కొన్ని కుటుంబ సమస్యలపై షీ టీం సిబ్బంది ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్ ద్వారా కుటుంబాలు తిరిగి కలుసుకోవడం జరిగింది. ప్రజలు నిర్మల్ వరకు రావడం కష్టంగా ఉండగా, భైంసాలోనే కౌన్సిలింగ్ కల్పించడం పై ఎస్పీ గారు చూపిన ఆలోచనను బాధితులు సంతృప్తిని వ్యక్తం చేశారు.

**పెండింగ్ ఫిర్యాదులపై సమీక్ష**

ఈ సందర్భంగా గతంలో గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కార స్థితి, ఇంకా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని పెండింగ్ లో ఉన్న వాటిని వేగంగా పరిష్కరించాలన్నారు.

# రాహుల్ గాంధీ అరెస్టును ఖండిస్తూ మంచిర్యాలలో కాంగ్రెస్ నిరసన

**నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహించి కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్**



**మంచిర్యాల, 22, జులై (ప్రజాజ్యోతి):** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ), తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) పిలుపు మేరకు, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆదేశాల మేరకు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అరెస్టును ఖండిస్తూ మంచిర్యాల పట్టణంలోని గాంధీ పార్క్‌లో గాంధీ విగ్రహం ఎదుట కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూముల నరేష్, మంచిర్యాల మేయర్ దర్ని మధుకర్ లు మాట్లాడుతూ, ఢిల్లీలో నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై విద్యార్థులు చేపట్టిన శాంతియుత ఆందోళనపై కేంద్ర ప్రభుత్వం లాఠీచార్జ్ చేయడం అత్యంత దురదృష్టకరమని విమర్శించారు. విద్యార్థులకు అండగా నిలిచి వారి సమస్యలను పార్లమెంట్‌తో పాటు ప్రజాక్షేత్రంలో లేవనెత్తుతున్న ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీలను అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలను కాలరాయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు, యువత, నిరుద్యోగులు, మహిళల సమస్యలపై ప్రశ్నించినందుకే కాంగ్రెస్ నాయకులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. నీట్ పేపర్ లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ విలువల కాపాడటంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని, ప్రజా సమస్యలపై తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహారాష్ట్ర సరిహద్దు భద్రతకు మరింత పదును

**వన మహోత్సవం--2026లో భాగంగా తానూర్ పోలీస్ స్టేషన్‌లో మొక్కలు నాటిన జిల్లా ఎస్పీ**

**వార్షిక తనిఖీ నిర్వహించి సరిహద్దు భద్రత, నేర నియంత్రణ, కమ్యూనిటీ పోలీసింగ్‌పై అధికారులకు దిశానిర్దేశం**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జులై 22 ,( ప్రజాజ్యోతి ).** వన మహోత్సవం--2026 కార్యక్రమంలో భాగంగా ఈరోజు మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలోని ముధోల్ సర్కిల్ పరిధిలోని తానూర్ పోలీస్ స్టేషన్‌కు విచ్చేసిన నిర్మల్ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ గారికి పోలీసు అధికారులు పూల మొక్కను అందించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పోలీసు గార్డ్ ద్వారా జిల్లా ఎస్పీ గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం తానూర్ పాఠశాల విద్యార్థులతో కలిసి వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని సుమారు 300 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని పెంచి సంరక్షించినప్పుడే వన మహోత్సవం లక్ష్యం సార్థకమవుతుందని తెలిపారు.అనంతరం తానూర్ పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీ నిర్వహించిన జిల్లా ఎస్పీ, స్టేషన్ పరిపాలన, శాంతిభద్రతల నిర్వహణ, నేర నియంత్రణ చర్యలు, రికార్డుల నిర్వహణ, కమ్యూనిటీ పోలీసింగ్, బీట్ వ్యవస్థ, సీసీ కెమెరాల పనితీరు, మాల్ఖానా, ఆయుధాగారం, పోలీసు వాహనాలు, దర్యాప్తు పురోగతి తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించి అధికారులకు అవసరమైన మార్గదర్శకాలు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజల విశ్వాసమే పోలీసు శాఖకు అతిపెద్ద బలమని పేర్కొన్నారు. ప్రతి ఫిర్యాదుదారునికి మర్యాదపూర్వకంగా స్పందిస్తూ సత్వర, పారదర్శక, నాణ్యమైన సేవలు అందించేందుకు ప్రతి పోలీసు అధికారి కట్టుబడి ఉండాలని సూచించారు.ముధోల్ సర్కిల్ పరిధిలోని మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో ఉన్న తానూర్ పోలీస్ స్టేషన్‌కు ప్రత్యేక వ్యూహాత్మక ప్రాధాన్యత ఉందని పేర్కొంటూ, అంతర్‌రాష్ట్ర నేరాల నియంత్రణకు మరింత అప్రమత్తంగా పనిచేయాలని ఆదేశించారు. చెక్‌పోస్టుల వద్ద కట్టుదిట్టమైన వాహన తనిఖీలు నిర్వహిస్తూ అక్రమ మద్యం, గంజాయి, మాదకద్రవ్యాలు, పశువుల అక్రమ రవాణా తదితర చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే మహారాష్ట్ర పోలీసులతో సమన్వయాన్ని మరింత బలోపేతం చేసి అంతర్‌రాష్ట్ర నేరస్తుల కదలికలపై నిరంతర నిఘా కొనసాగించాలని ఆదేశించారు.మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, బాల్య వివాహాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించి నాణ్యమైన దర్యాప్తు చేపట్టడంతో పాటు న్యాయస్థానాల్లో శిక్షల శాతం పెరిగేలా దర్యాప్తు నాణ్యతను మెరుగుపరచాలని తెలిపారు.అదేవిధంగా గంజాయి, గుడుంబా, ఇతర మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించాలని, కమ్యూనిటీ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేస్తూ గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలను ప్రోత్సహించాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌లో 5ఎస్ విధానం, పరిశుభ్రత, క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ ప్రజలకు మరింత నాణ్యమైన పోలీసు సేవలు అందించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, ఐపీఎస్, ముధోల్ సీఐ రవీంద్ర నాయక్, తానూర్ ఎస్ఐ షేక్ జుబేర్ ఖాన్, తానూర్ పాఠశాల విద్యార్థులు, పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పీఎస్‌హెచ్‌ఎం అసోసియేషన్ జిల్లా కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**మంచిర్యాల, 22, జూలై (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా పరిధిలోని ప్రైమరీ సెక్షన్ హెడ్‌మాస్టర్ల (పీఎస్‌హెచ్‌ఎం) అసోసియేషన్ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం మంచిర్యాల పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన జిల్లా సమావేశంలో నూతన కమిటీని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షురాలిగా రాజేశ్వరి, జనరల్ సెక్రటరీగా చక్రవర్తి, వైస్ ప్రెసిడెంట్లుగా రెబ్బెన హరీష్ కుమార్, దేవరాజ్ సుశాంత్ , ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా దిగంబర్, ఉమారాణి, జాయింట్ సెక్రటరీలుగా రాములు, నరసయ్య, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా సుధాకర్, శ్రీనివాస్ చక్రవర్తి, రామకృష్ణ, అఖిల్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సమావేశంలో ప్రకటించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ, జిల్లాలోని ప్రైమరీ సెక్షన్ హెడ్‌మాస్టర్ల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సమిష్టిగా కృషి చేస్తామని, ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణతో పాటు విద్యా వ్యవస్థ బలోపేతానికి తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తామని తెలిపారు. సమావేశంలో జిల్లాలోని పలువురు ప్రైమరీ సెక్షన్ హెడ్‌మాస్టర్లు పాల్గొని నూతన కమిటీకి అభినందనలు తెలిపారు.

## ఆశ్రమ పాఠశాలల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**గిరిజన అధికారికి డివైఎఫ్ఐ, కెవిపిఎస్ వినతి**



**ఆసిఫాబాద్, జులై 22 ప్రజా జ్యోతి** కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సమితి జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ కోరారు.బుధవారం జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారికి డివైఎఫ్ఐ, కెవిపిఎస్ నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అనేక ఆశ్రమ పాఠశాలల్లో తరగతి గదులు సరిపోవడం లేదని, దీంతో విద్యార్థులు ఇరుకు గదుల్లో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నిర్మాణ దశలో ఉన్న పాఠశాల భవనాల పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.వావ్దాం గిరిజన ప్రాథమిక పాఠశాలకు సొంత భవనం లేకపోవడంతో గ్రామ పంచాయతీ కార్యాలయంలోనే తరగతులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. గతంలో తీర్మానం చేసిన మేరకు నూతన భవన నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని కోరారు.అదేవిధంగా జిల్లాలోని గిరిజన ప్రాథమిక పాఠశాలల్లో కొంతమంది ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదని, వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు గెడం టికానంద్, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి దుర్గం రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్కే-8, నస్పూర్ డిస్పెన్సరీల్లో సిబ్బంది కొరత వెంటనే తీర్చాలి

తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం నాయకులు



**మంచిర్యాల, జూలై 22 (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే-8 డిస్పెన్సరీ, నస్పూర్ డిస్పెన్సరీల్లో నర్సులు, వార్డు బాయిలు వంటి వైద్య సహాయక సిబ్బంది తగినంత లేకపోవడంతో సింగరేణి కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు, వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం నాయకులు బుధవారం ఆందోళన వ్యక్తం చేశారు. డిస్పెన్సరీలకు వైద్యం కోసం వచ్చే రోగుల సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికీ, అందుకు తగిన వైద్య సహాయక సిబ్బంది లేకపోవడంతో సేవలు సక్రమంగా అందడం లేదని తెలిపారు. దీంతో రోగులు ఎక్కువసేపు నిరీక్షించాల్సి వస్తోందని, అత్యవసర పరిస్థితుల్లో కూడా ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించాల్సిన యాజమాన్యం స్థానిక డిస్పెన్సరీల్లో పనిచేస్తున్న నర్సులు, వార్డు బాయిలను ప్రతి నెల ఆర్కే-8, నస్పూర్ డిస్పెన్సరీలకు బదిలీ చేస్తూ విధులు నిర్వహింపజేస్తోందని ఆరోపించారు. ఈ విధానం వల్ల సిబ్బందిపై తీవ్ర పని భారం పెరిగి, మానసిక ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. సింగరేణి కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఆర్కే-8, నస్పూర్ డిస్పెన్సరీల్లో తక్షణమే అదనపు నర్సులు, వార్డు బాయిలను నియమించాలని, ప్రస్తుతం అక్కడ పనిచేస్తున్న సిబ్బందిని శాశ్వతంగా అదే డిస్పెన్సరీల్లో కొనసాగించేలా యాజమాన్యం చర్యలు చేపట్టాలని తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం డిమాండ్ చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు బండి రమేష్, కేంద్ర కార్యదర్శి పానుగంటి సత్తయ్య, కేంద్ర చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పొగాకు రమేష్, కేంద్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్వేష్ రెడ్డి, కేంద్ర కమిటీ నాయకులు గడ్డం రమణారెడ్డి, ఎండి లాల తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి





మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్
కస్తూరిబా పాఠశాల, తహసీల్దార్ కార్యాలయాలు, భూభారతి
దరఖాస్తులు, సింగరేణి ఓపెన్‌కాస్ట్ స్థలాలను పరిశీలన

**మంచిర్యాల, 22, జూలై (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం నస్పూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సీఐ రవీందర్‌తో కలిసి సందర్శించిన ఆయన భద్రతా చర్యల్లో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటు, భోజనశాల, వంటశాల, అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలికల భద్రత కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలతో కూడిన ఆహారం, శుద్ధమైన తాగునీరు అందించాలని సూచించారు. ఇంటర్మీడియట్ బీపీసీ విద్యార్థులతో మాట్లాడి విద్యాబోధన నాణ్యతపై ఆరా తీశారు. ఉపాధ్యాయులు విధుల పట్ల సమయపాలన పాటించాలని, వర్షాకాలంలో విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం నస్పూర్ తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, తహసీల్దార్ సంతోష్ కుమార్‌తో కలిసి ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పరిశీలించారు. ప్రజల నుంచి సేకరించిన ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌ను వేగవంతం చేయాలని ఆదేశించారు. బూత్ స్థాయి అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా వివరాలను నమోదు చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రక్రియ వేగవంతానికి బూత్ స్థాయి ఏజెంట్లు, వాలంటీర్లు, యువత సహకారం తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా భూభారతి, సాదా బైనామా, రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం బెల్లంపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, సబ్ కలెక్టర్ మనోజ్‌తో కలిసి భూభారతి, సాదా బైనామా, రెవెన్యూ సదస్సుల్లో అందిన దరఖాస్తుల పరిష్కారాన్ని సమీక్షించి నిబంధనల ప్రకారం త్వరగా పూర్తి చేయాలని సూచించారు. తర్వాత బెల్లంపల్లి సబ్ కలెక్టర్, కాసిపేట మండల తహసీల్దార్ సునీల్, సింగరేణి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్‌తో కలిసి కాసిపేట ప్రాంతంలో ప్రతిపాదిత సింగరేణి నూతన ఓపెన్‌కాస్ట్ గని కోసం స్థల పరిశీలన నిర్వహించారు. అలాగే తాండూర్ మండల తహసీల్దార్ జ్యోత్స్న, సింగరేణి గోలేటి ఏరియా జనరల్ మేనేజర్‌తో కలిసి తాండూర్ ప్రాంతంలో కూడా స్థల పరిశీలన చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్షల అక్రమాలపై కాంగ్రెస్ నిరసన



**రామకృష్ణాపూర్, జూలై 22(ప్రజా జ్యోతి):** నీట్ పరీక్షల్లో అక్రమాలు, ప్రతిపక్ష ఎంపీల అరెస్టులను నిరసిస్తూ రామకృష్ణాపూర్‌లో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వొడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ పరీక్షల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. పరీక్షల అక్రమాలపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గుర్రం శ్రీనివాస్, భీమ మల్లేష్, కూతురు ప్రభాకర్, మాజీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, మాజీ జడ్పీటీసీ యాకుబ్ అలీ, మాజీ కౌన్సిలర్ పనాస రాజు, మాజీ వైస్ చైర్మన్ ఎర్రం విద్యాసాగర్ రెడ్డి, మొట్టె సుధాకర్, పుల్లూరి కళ్యాణ్, కట్కూరి శ్రీనివాస్ రెడ్డి, గోపు రాజం, మేకల సురేందర్, ఏల్పుల సత్యనారాయణ, ఎర్రబెల్లి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ప్రధానమంత్రి పసల్ బీమా యోజన అమలు చేయాలి

మంచిర్యాల బీజేపీ కిసాన్ మోర్చా



**మంచిర్యాల, 22, జూలై (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి పసల్ బీమా యోజన పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని మంచిర్యాల బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు డిమాండ్ చేశారు. బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బాస్వపురం లక్ష్మీనర్సయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి రఘునాథ్ రావు, జిల్లా అధ్యక్షులు నాగునూరి వెంకటేశ్వర గౌడ్ ఆదేశాల మేరకు, మంచిర్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గోపతి రాజయ్య ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ పి. చంద్రయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు దెబ్బతిన్నప్పుడు రైతులకు ఆర్థిక భరోసా కల్పించే ప్రధానమంత్రి పసల్ బీమా యోజనను తెలంగాణలో అమలు చేయడం ద్వారా రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ పథకాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాధవరపు వెంకట రమణరావు, దండేపల్లి మండల అధ్యక్షుడు రవిగౌడ్ బందెల, హాజీపూర్ మండల అధ్యక్షుడు గడ్డం స్వామిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు వనపర్తి రాకేష్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు పచ్చ వెంకటేశ్వర్లు, మాజీ ఉపసర్పంచ్ దుమ్మని సత్తయ్య, గుర్రం రాజయ్య, మండల నాయకుడు నల్లెల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# సాదాబైనామా, భూ భారతి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి వేగం పెంచాలి



మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ వి.రాములు



**మంచిర్యాల, 22, జూలై (ప్రజాజ్యోతి):** జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా, భూ భారతి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అధికారులను ఆదేశించారు. బుధవారం చెన్నూర్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన ఆయన, ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియతో పాటు రెవెన్యూ శాఖ పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత గడువులోపు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే సాదాబైనామా, భూ భారతి, రెవెన్యూ సదస్సులకు సంబంధించిన దరఖాస్తుల ప్రస్తుత స్థితిగతులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి, నిబంధనల ప్రకారం నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలని సూచించారు. అనంతరం చెన్నూర్ మండలంలోని కిష్టంపేట గ్రామంలో కొనసాగుతున్న భూ రీ-సర్వే కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్, సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. రీ-సర్వే పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా సజావుగా కొనసాగుతున్నాయని, వాటిని నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. రీ-సర్వే కార్యక్రమానికి రైతులు పూర్తిస్థాయిలో సహకరిస్తున్నారని పేర్కొన్న ఆయన, అధికారులు రైతులతో సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ మండల తహసీల్దార్ మల్లికార్జున్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఐఐఐటి విద్యార్థులకు ఉపాధి కల్పన లక్ష్యంగా నాణ్యమైన విద్యాబోధన సాగాలి

నైపుణ్యాల పెంపుతో అంతర్జాతీయ స్థాయి ఉద్యోగ అవకాశాలపై దృష్టి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా





**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జూలై 22 ,( ప్రజాజ్యోతి ).** ఐఐఐటి విద్యార్థులు విద్య పూర్తిచేసి బయటకు వెళ్లే నాటికే మెరుగైన ఉద్యోగ అవకాశాలు పొందేలా నైపుణ్యాభివృద్ధి ఆధారిత విద్యాబోధన చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టర్ బాసర ఐఐఐటి క్యాంపస్‌ను సందర్శించి, విశ్వవిద్యాలయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, పరిశ్రమలకు అవసరమైన సామర్థ్యాలను పెంపొందించేలా విద్యా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ఆధునిక సాంకేతికతను సమర్థంగా వినియోగించి, విద్యార్థులను జాతీయ, అంతర్జాతీయ సంస్థల్లో ఉద్యోగాలకు పోటీపడే స్థాయికి తీర్చిదిద్దాలని తెలిపారు.విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల సమస్యలు ఏవైనా దృష్టికి వచ్చిన వెంటనే స్పందించి పరిష్కరించాలని సూచించారు. అలాగే అధ్యాపకులు, ఉద్యోగులు, సిబ్బందికి కూడా మెరుగైన పని వాతావరణం, అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అన్నారు.క్యాంపస్‌లో నిరంతర విద్యుత్ సరఫరా, సురక్షితమైన తాగునీరు, నాణ్యమైన ఆహారం, పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అకాడమిక్, డిజిటల్, క్రీడా సదుపాయాల విస్తరణతో పాటు విద్యార్థుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. క్యాంపస్‌కు అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధికి జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని కలెక్టర్ ఇచ్చారు.అనంతరం బాసరలో ప్రతిపాదిత నూతన తహసీల్దార్ కార్యాలయ నిర్మాణానికి సంబంధించిన స్థలాన్ని కలెక్టర్ పరిశీలించి, అవసరమైన సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఐఐఐటి ఉపకులపతి గోవర్ధన్, ఓఎస్డీ మురళీ దర్శన్, తహసీల్దార్ పవన్ చంద్ర, విశ్వవిద్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేకేఓసీ ప్రాజెక్టు భూసేకరణ ప్రాంతాన్ని పరిశీలించిన కలెక్టర్.

పెద్దనపల్లిలో క్షేత్రస్థాయిలో తనిఖీ,భూసేకరణ వేగవంతానికి అధికారులకు సూచనలు.



**మందమర్రి, జూలై 22(ప్రజాజ్యోతి):** మందమర్రి ఏరియాలోని కేకేఓసీ, ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టు కోసం పెద్దనపల్లి గ్రామంలో ప్రతిపాదిత నాన్ ఫారెస్ట్ ల్యాండ్ (ఎన్ఎఫ్ఎల్) భూసేకరణ ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, సబ్ కలెక్టర్ ఐఈఎస్ ఎస్.డి. మనోజ్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా భూసేకరణకు సంబంధించిన పటాలు, సరిహద్దులను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించి, భూసేకరణ ప్రక్రియ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టు పనులు వేగంగా ముందుకు సాగేలా చర్యలు తీసుకోవాలని, అదే సమయంలో భూసేకరణ కారణంగా స్థానిక రైతులు, గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.ఈ తనిఖీలో మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ, కేకేఓసీ ప్రాజెక్టు అధికారి రాంబాబు, రెవెన్యూ శాఖ అధికారులు, సింగరేణి యాజమాన్య ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కనర్ గాం లో యూఐపీ టీకా కార్యక్రమం

46 మందికి వైద్య పరీక్షలు.. ఇద్దరి రక్త నమూనాల సేకరణ

వర్షాకాల వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన



**ఆసిఫాబాద్ జూలై 22 (ప్రజా జ్యోతి** కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని కనర్గామ్ గ్రామంలో బుధవారం సార్వత్రిక రోగ నిరోధకత (యూఐపీ) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు టీకాల ప్రాధాన్యతపై వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. గర్భిణులు గర్భధారణ మూడు నెలల్లోపు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, ప్రతి నెలా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. దీంతో తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని వివరించారు.అనంతరం గ్రామంలో ఇంటింటా రాపిడ్ ఫీవర్ సర్వే నిర్వహించి వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. దోమల వ్యాప్తి నివారణకు వారానికి ఒకసారి నీటి తొట్టెలు, డ్రమ్ములు, నిల్వ నీటి పాత్రలను శుభ్రం చేయాలని సూచించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో మొత్తం 46 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించగా, జ్వర లక్షణాలు ఉన్న ఇద్దరి నుంచి రక్త నమూనాలు సేకరించి పరీక్షల కోసం పంపించారు. అవసరమైన మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి రవిదాస్, సూపర్వైజర్ అనసూయ, ఎంఎల్‌హెచ్‌పీ ఉమారత్నమాల, ఏఎన్ఎం సునీత పాల్గొన్నారు.

## వీధుల్లో పశువులు వదిలితే గోశాలకే



**రామకృష్ణాపూర్,జూలై 22(ప్రజా జ్యోతి):** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఆవులు, గేదెలను విచ్చలవిడిగా రోడ్లపై వదిలివేయొద్దని మున్సిపల్ కమిషనర్ మురళి కృష్ణ హెచ్చరిం చారు. వీధులు, ప్రధాన రహదారుల పై సంచరించే పశువుల వల్ల పాద చారులు, వాహనదారులకు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. పశువుల యజమానులు మూడు రోజుల్లోగా తమ పశువులను ఇంటి ఆవరణలోనే ఉంచుకోవాలని సూచించారు. గడువు అనంతరం రోడ్లపై తిరిగే పశువులను మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్వాధీనం చేసుకుని గోశాలలకు తరలిస్తామని హెచ్చరించారు.

## వ్యవసాయ రంగం పై చిత్తశుద్ధి లేని కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు?



**బోథ్, జూలై 22 (ప్రజా జ్యోతి)** వ్యవసాయ రంగం ను గూర్చి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తున్నాయని బోథ్ మండల రైతు బంధు మాజీ అధ్యక్షుడు నల్ల జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ ఎలినినో తో రాష్టం లో కరువు తాండవిస్తుంటే నిమ్మకు నిరేత్తినట్లు ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నట్లుగా దుయ్యబట్టారు. కనీసం రాష్ట్ర ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ స్పందించిన దాఖలాలు లేవని తెలిపారు. అలాగే రాష్ట్రంలో ప్రధానంగా ఖరీఫ్ లో పత్తి, మక్కా, వరి మొదలగు పంటలను రైతులు పండిస్తున్నట్లు గా తెలిపారు. నేటికీ రాష్ట్రంలో సగటున 50%లోటు వర్షపాతంతో సతమతమవుతూ దిక్కులు చూస్తుంటే నేటి వరకు ముఖ్యమంత్రి నోటినుండి కానీ వ్యవసాయా శాఖ నుండి కానీ ఎటువంటి ప్రకటన, ప్రణాళిక వెలువకపోవడం విడ్డూరంగా ఉందని వాపోయారు.సూపర్ ఎలినినో అంటూ ముందస్తు హెచ్చరికలను వాతావరణశాఖ జారిచేసినా ప్రత్యమన్యాయ పంటలకు సూచనలు చేయకుండా రైతులకు కావాల్సిన సీడ్ బ్యాంకు ఏర్పాటు చేయకుండా మొద్దు నిద్ర పోతున్నాయని ప్రభుత్వాలను విమర్శించారు.వ్యవసాయా శాస్త్రవేత్తలు రైతంగానికి సూచనలు చేసినప్పటికి అవి నేత్రస్థాయికి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రభుత్వాలదని తెలిపారు. ఇకనైనా మేలుకొని రాష్ట్రప్రభుత్వం అరుతడి పంటల వైపు మొగ్గు చూపేలా ఆ పంటలకి మద్దతు ధర లభించేలా వాటికీ పంటల భీమా సౌకర్యం కల్పిస్తూ మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తే కొంత కరువు కాలాన్ని గట్టెక్కిచ్చే అవకాశం ఉంటుంది అని ఇవేమి పట్టనట్లుగా కేంద్ర రాష్ట్ర ల్లో అధికారంలో ఉన్న రెండు జాతీయపార్టీలు పనికి రానీ విషయాలలో ఒకరికొకరు బురద జల్లు కోవడంలోనే నిమగ్నమయ్యారు అని పేర్కొన్నారు.కేంద్ర నివేదికలో 670 జిల్లాలు కరువు కోరల్లో చిక్కుకున్నాయని 111జిల్లాలు అతి కరువు జిల్లాలు గా ప్రకటించినప్పటికి నేటి వరకు ఎటువంటి ప్రయత్నలు జరగకపోవడం అసమర్థతకు తార్కానంగా నిలుస్తుందని చెప్పారు. సురక్షిత వ్యవసాయాన్ని అస్థిర వ్యవసాయంగా మార్చే ఎలినినో తో కరువు కోరల్లో చిక్కున్న రైతంగాన్ని ఆదుకోవడానికి కరువు నిధిని సత్వరమే ఏర్పాటు చేసి ఆదుకోవాలని మా బి ఆర్ ఎస్ పార్టీ తరఫున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లుగా పేర్కొన్నారు.

# ప్లాంట్ ప్రభావిత గ్రామాల ఆరోగ్యంపై సింగరేణి దృష్టి

## ఇందారంలో ఉచిత వైద్య శిబిరం 57 మందికి వైద్య సేవలు

**జైపూర్, జూలై 22:** ప్రజా జ్యోతి ప్లాంట్ ప్రభావిత గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ (ఎస్టిపిపి) మరోసారి ముందుకొచ్చింది.జైపూర్ మండలం ఇందారం గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి గ్రామస్తుల నుంచి విశేష స్పందన లభించింది.సింగరేణి సీఎస్ఆర్ కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన ఈ శిబిరంలో మహిళలు, వృద్ధులు, ఇతర గ్రామస్తులు కలిపి మొత్తం 57 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్యులు ప్రతి ఒక్కరిని పరీక్షించి వారి ఆరోగ్య పరిస్థితిని అంచనా వేసి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. అవసరమైన వారికి ఆరోగ్య సూచనలు కూడా ఇచ్చారు.ఈ సందర్భంగా ఎస్టిపిపి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సీహెచ్ చిరంజీవి మాట్లాడుతూ సింగరేణి ఉన్నతాధికారుల సూచనల మేరకు ప్లాంట్ ప్రభావిత గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలను నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ శిబిరాల ద్వారా గ్రామ ప్రజల



ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి వ్యాధులు తీవ్రరూపం దాల్చకముందే నివారణ చర్యలు చేపట్టే అవకాశం ఉంటుందన్నారు. గ్రామ ప్రజలందరూ ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామస్థులకు వైద్య సేవలను వారి గ్రామానికే చేరవేయడం పట్ల స్థానికులు సింగరేణి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

# సీసీ కెమెరాలతో నేరాలకు అడ్డుకట్ట

**రోడ్డు నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాలకు చెక్: ఏసీపీ వెంకటేశ్వర్**

**జైపూర్, జూలై 22:** ప్రజా జ్యోతి నేరాల నియంత్రణతో పాటు ప్రజల ప్రాణాలు ఆస్తుల రక్షణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్ అన్నారు. గ్రామాలు, పట్టణాల్లో విస్తృతంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.బుధవారం జైపూర్ ఏసీపీ కార్యాలయం లో సర్పంచులకు సీసీ కెమెరాల ఏర్పాటు, రోడ్డు భద్రతపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నేరాల నియంత్రణ మరింత సమర్థవంతంగా జరుగుతోందని, దొంగతనాలు, చోరీలు, ప్రమాదాలు తదితర కేసుల దర్యాప్తులో సీసీ కెమెరాల ఫుటేజ్ కీలక ఆధారంగా నిలుస్తోందన్నారు.వ్యాపార సముదాయాలు, దుకాణాలు, నివాస ప్రాంతాలు, ప్రధాన కూడళ్లు, ప్రజలు ఎక్కువగా సంచరించే ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పోలీసు శాఖ చేపడుతున్న కార్యక్రమానికి ప్రజలు, వ్యాపారవేత్తలు స్వచ్ఛందంగా సహకరించాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని ఏసీపీ స్పష్టం చేశారు. ద్విచక్ర వాహనదారులు



హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీటుబెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగంగా ప్రయాణించడం, ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించ డం ప్రమాదాలకు ప్రధాన కారణమని పేర్కొన్నారు. చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాలను బలితీసుకునే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రజల భాగస్వామ్యంతోనే నేరరహిత, ప్రమాదరహిత జైపూర్‌ను నిర్మించవచ్చని పేర్కొన్న ఏసీపీ, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు శాఖకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సీఐ నవీన్ కుమార్,ఎస్ఐ భూమేష్,ఎంపీవో శ్రీపతి బాపురావు, స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచులు, నాయకులు, పోలీసు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా దాశరథి జయంతి

**జన్నారం,జూలై22(ప్రజాజ్యోతి)** జన్నారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం దాశరథి కృష్ణమాచార్యులు జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎం.విజిత్ కుమార్ మాట్లాడుతూ దాశరథి “నా తెలంగాణ కోటి రత్నాల వీణ”లి అనే నినాదంతో నిజాం



నవాబుల పాలనను ఎదిరించిన గొప్ప వీరుడని, ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి జైలు జీవితాన్ని కూడా అనుభవించిన సాహితీవేత్త అని కొనియాడారు. ఆయన ఎన్నో సినిమా పాటలు, కవితలు రాసి తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోశారని తెలిపారు. అనంతరం విద్యార్థులు దాశరథి గేయాలు ఆలపించి, ఆయన సాహిత్యంపై ప్రసంగాలు చేశారు.ఈ కార్యక్రమం లో అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ అధికారి బర్ల కరుణాకర్, ఎం. కుమారస్వామి,జి. బాబురావు,ఎం. సాయికుమార్, ఎం. రవీందర్, వై. నాగేశ్వరావు, సి. హెచ్. మోహన్, సి. హెచ్. శశికళ, దేవేందర్, స్వరూప,ఎం. శివరాం తదితరులు ఉన్నారు.

# సింగరేణిలో ఫోటోగ్రఫీ నిషేధ సర్క్యులర్‌ను ఉపసంహరించాలి

**హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి, జేబీసీసీఐ సభ్యుడు రియాజ్ అహ్మద్**



**మంచిర్యాల, 22, జూలై (ప్రజాజ్యోతి):** సింగరేణి సంస్థలో పని ప్రదేశాల్లో ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ, సోషల్ మీడియా రీల్స్ తీయడంపై నిషేధం విధిస్తూ యాజమాన్యం జారీ చేసిన సర్క్యులర్‌ను తక్షణమే ఉపసంహరించుకోవాలని హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి, జేబీసీసీఐ సభ్యుడు రియాజ్ అహ్మద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌కు లేఖ రాసినట్లు తెలిపారు . గుర్తింపు పొందిన ట్రేడ్ యూనియన్లతో ఎలాంటి సంప్రదింపులు జరపకుండా సర్క్యులర్‌ను ఏకపక్షంగా జారీ చేయడం సరికాదని పేర్కొన్నారు. సంస్థలో భద్రత, క్రమశిక్షణ, ఉత్పాదకతకు హెచ్ఎంఎస్ పూర్తిస్థాయిలో మద్దతు ఇస్తున్నప్పటికీ, ఉద్యోగుల హక్కులు, విధి నిర్వహణపై ప్రభావం చూపే నిర్ణయాలను యూనియన్లతో చర్చించకుండా తీసుకోవడం పారిశ్రామిక సామరస్యానికి విరుద్ధమని అన్నారు. భూగర్భ గనులు, ఓపెన్‌కాస్ట్ గనులు, వర్క్‌షాప్‌లు, ప్లాంట్లు, కార్యాలయాలు తదితర అన్ని పని ప్రదేశాల్లో ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీపై సంపూర్ణ నిషేధం విధించడం వల్ల భద్రతా లోపాలు, యంత్రాల లోపాలు, ప్రమాదాలు, పర్యావరణ సమస్యలను వెంటనే మేనేజ్‌మెంట్ దృష్టికి తీసుకురావడంలో ఉద్యోగులకు ఇబ్బందులు ఎదురవుతాయని రియాజ్ అహ్మద్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం అమల్లో ఉన్న కండక్ట్ రూల్స్, సర్టిఫైడ్ స్టాండింగ్ ఆర్డర్స్, సర్వీస్ రెగ్యులేషన్స్ ప్రకారమే విధి సమయంలో మొబైల్ ఫోన్ల దుర్వినియోగంపై చర్యలు తీసుకునే అధికారాలు యాజమాన్యానికి ఉన్నాయని, అలాంటప్పుడు అదనంగా సంపూర్ణ నిషేధం విధించడం అవసరం లేదన్నారు. పని సమయంలో సోషల్ మీడియా రీల్స్, అనధికారిక చిత్రీకరణను నియంత్రించడం సమంజసమే అయినప్పటికీ, భద్రతా ప్రమాదాల నివేదికలు, అత్యవసర పరిస్థితులు, అధికారిక సమాచార మార్పిడికి సంబంధించిన చట్టబద్ధమైన వినియోగాలను నిషేధించకూడదని సూచించారు. సర్క్యులర్‌లో క్రమశిక్షణా చర్యలపై స్పష్టత లేకపోవడం వల్ల అధికారులు దానిని ఏకపక్షంగా అమలు చేసే అవకాశం ఉందని, దీంతో ఉద్యోగుల్లో భయాందోళనలు పెరిగే ప్రమాదం ఉందని తెలిపారు. ఉద్యోగులను ప్రభావితం చేసే ఏ విధానమైనా గుర్తింపు పొందిన ట్రేడ్ యూనియన్లతో చర్చించి రూపొందించాలని కోరారు. కావున సర్క్యులర్ అమలును తక్షణమే నిలిపివేసి, గుర్తింపు పొందిన ట్రేడ్ యూనియన్లతో సమావేశం ఏర్పాటు చేసి భద్రతను కాపాడుతూనే ఉద్యోగుల చట్టబద్ధమైన హక్కులకు భంగం కలగకుండా సమతుల్య విధానాన్ని రూపొందించాలని హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి, జేబీసీసీఐ సభ్యుడు రియాజ్ అహ్మద్ డిమాండ్ చేశారు. అలాగే, తమ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా సర్క్యులర్‌ను యథాతథంగా అమలు చేస్తే భారత రాజ్యాంగంలోని ఆర్టికల్--226 కింద తెలంగాణ హైకోర్టును ఆశ్రయించి చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు సర్క్యులర్ అమలుపై తాత్కాలిక స్టే కోరనున్నట్లు రియాజ్ అహ్మద్ హెచ్చరించారు.

# ప్రజాస్వామ్యంపై గౌరవం లేని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ

**బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్**





**మంచిర్యాల, 22, జూలై (ప్రజాజ్యోతి):** ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ప్రజాస్వామ్య విలువలను గౌరవించడం లేదని బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ విమర్శించారు. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ అంశంపై పార్లమెంట్‌లో చర్చకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పటికీ, దానిని పట్టించుకోకుండా దేశంలో అత్యంత భద్రత కలిగిన ప్రాంతంగా భావించే ప్రధానమంత్రి నివాసం ఎదుట ధర్నా నిర్వహించడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారని అన్నారు. ఈ ఘటనకు నిరసనగా బుధవారం మంచిర్యాల ఐబీ చౌరస్తాలో బీజేపీ నాయకులు రాహుల్ గాంధీ చిత్రపటాన్ని దహనం చేశారు. ఈ సందర్భంగా నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, హైదరాబాద్‌లో ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన వ్యక్తం చేస్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావుతో పాటు ఇతర రాష్ట్ర నాయకులను అరెస్టు చేయడం రాష్ట్ర ప్రభుత్వ అణచివేత విధానానికి నిదర్శనమని విమర్శించారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్రధానమంత్రిని ఉద్దేశించి "విధ్వంసం సృష్టించే వ్యక్తి", "పిరికివ్యక్తి" అని సంబోధించడం, నీట్ ప్రశ్నాపత్రాలను అమ్ముకున్నారని ఆరోపించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీని విధ్వంసం సృష్టించే వ్యక్తిగా చిత్రీకరించడం వంశీకృష్ణ రాజకీయ పరిణితి లోపాన్ని సూచిస్తోందని అన్నారు. గతంలో వంశీకృష్ణ తండ్రి ఐదేళ్లపాటు భారతీయ జనతా పార్టీలో ఉన్న సమయంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఎలాంటి విధ్వంసం కనిపించలేదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు అమ్మిరిశెట్టి రాజ్‌కుమార్, పెద్దపల్లి పురుషోత్తం, ఆంజనేయులు, పట్టి వెంకటకృష్ణ, పచ్చ స్వప్నరాణి, మోతే సుజాత, ప్రేమ్ సింగ్, పానుగంటి మధు, వైద్య శ్రీధర్, మేరడగొండ శ్రీనివాస్, బొట్ల సత్యం, శతరుణ్ సింగ్, బుద్ధారపు రాజమౌళి, గుండా రాజబాబు, రాకేష్, రేణు, గందె శ్రీనివాస్, ముల్కల కుమార్, ఇప్ప సురేష్, ఆడపు కుమారస్వామితో పాటు పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## బావిలో పడ్డ శునకాన్ని కాపాడిన అగ్నిమాపక సిబ్బంది



**జన్నారం,జూలై22 (ప్రజాజ్యోతి)** ప్రమాదవశాత్తు బావిలో పడిన శునకాన్ని అగ్నిమాపక సిబ్బంది రక్షించారు.జన్నారం మండలంలోని రేండ్లగూడ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అల్లం వెంకట్రాజం ప్రమాదవశాత్తు తన బావిలో శునకం పడిపోయిందని,దానిని కాపాడాలని అగ్నిమాపక అధికారులకు సమాచారం అందించగా, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసరావు తన సిబ్బందితో కలిసి వెంటనే రేండ్లగూడ గ్రామానికి వెళ్లి బావిలో చూడగా,శునకం ప్రాణాలతో అరుస్తుండడంతో దాదాపు అరగంట సేపు శ్రమించి తాళ్లు మరియు లైఫ్ బాయ్ సహాయంతో శునకాన్ని ప్రాణులతో బయటకు తీశారు. బావిలో పడిన శునకాన్ని ప్రాణాలతో కాపాడి బయటకు తీసిన అగ్నిమాపక సిబ్బందిని గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది చంద్రయ్య, శ్రీనివాస్, భువనచంద్ర, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ జలాలను పెంచడమే జలసిరి లక్ష్యం

**ఎంపీఓ సోల్మన్ రాజ్**



**లోకేశ్వరం జులై 22( ప్రజా జ్యోతి)** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జలసిరి కార్యక్రమం రాబోయే భవిష్యత్తు తరాలకు ఎంతో ఉపయోగపడుతుందని లోకేశ్వరం ఎంపీఓ సోల్మన్ రాజు అన్నారు బుధవారం రోజున మండలంలోని అబ్దుల్లాపూర్ వట్టోలి గ్రామాలలో జలసిరి గ్రామసభ కార్యక్రమాన్ని సర్పంచ్ దడిగే జయలలిత అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీ ఓ మాట్లాడుతూ వి బి జి రామ్ జి పథకం వచ్చిన తర్వాత ఈ పథకంలో రైతులకు మహిళలకు ఉపాధి కూలీలకు ఎంతో ఉపయోగకరంగా మారిందని ఆయన అన్నారు జలసిరి కార్యక్రమం ముఖ్య ఉద్దేశం నీటి కుంటలు పంట కుంటలు ఫారంఫౌండ్ ఇంకుడు గుంతలు నిర్మించుకుంటే భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఉన్నందున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు ఈ సంవత్సరం ఎలినినో ప్రభావం వలన వర్షాలు కురిసే అవకాశం లేనందున ఈ కార్యక్రమం ద్వారా భూగర్భ జలాలు పెంచడంతోపాటు ఉపాధి కూలీలకు ఉపాధి అవకాశాలు కల్పించడం వ్యవసాయదారులకు నీటి కుంటలు ఏర్పరచుకోవడం మహిళలకు ఆర్థిక పరంగా అభివృద్ధి చెందడం ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం అని ఆయన పేర్కొన్నారు కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి వ్యవసాయ విస్తీర్ణ అధికారి సంగీత విబిజి రాంజీ టెక్నికల్ అసిస్టెంట్ హరిత ఫీల్డ్ అసిస్టెంట్ అంజయ్య అంజయ్య ఉపసర్పంచ్ సాయినాథ్ కరోబార్ సతీష్ అంగన్వాడి టీచర్లు ఐకెపి మహిళలు రైతులు వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు

# ఆశ్రమ పాఠశాల హట్టి విద్యార్థులకు సైబర్ భద్రత, రక్షణ చట్టాలు, మత్తు పదార్థాల నివారణపై అవగాహన కార్యక్రమం

**కేరమెరి జులై 22,** ప్రజా జ్యోతి జిల్లా ఎస్పీ శ్రీమతి నితికా పంత్, ఐపీఎస్ ఆదేశాల మేరకు కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా కెరమెరి మండలంలోని ఆశ్రమ పాఠశాల హట్టిలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కెరమెరి ఎస్ఐ శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి, ఇష్టపడి చదివితే తప్పకుండా మంచి భవిష్యత్తు సాధించగలరని, చదువుకునే సమయంలో చెడు అలవాట్లు, చెడు ఆలోచనలకు దూరంగా ఉండాలని సూచించారు. సోషల్ మీడియాను అవసరమైన మేరకే వినియోగించాలని, గుర్తుతెలియని వ్యక్తులు పంపిన లింకులను ఓపెన్ చేయరాదని, బ్యాంకు వివరాలు, ఓటీపీ, పిన్ నంబర్లు ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. సైబర్ నేరాల బారిన పడిన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. అలాగే బాలల రక్షణ చట్టాలు , పోక్సో చట్టం, ఈవ్‌టీజింగ్, సైబర్ నేరాలు, గంజాయి



తదితర మత్తు పదార్థాల దుష్పరిణామాలు, మైనర్ డ్రైవింగ్, డయల్-100 ప్రాముఖ్యత, చిన్నారుల భద్రత, కొత్త చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కెరమెరి ఎస్ఐ శ్రీకాంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోనేరావు, ఆసిఫాబాద్ కళాబృందం సభ్యులు రోహిత్, రాంచందర్, శ్రీనివాస్, చంద్రశేఖర్, రజిత, సంఘవి పాల్గొన్నారు.

# కనర్ గాం లో ఇంటింటికి మొక్కల పంపిణీ

**హరిత గ్రామ లక్ష్యంగా ప్రత్యేక కార్యక్రమం**

**ప్రతి ఇంటా మొక్క నాటి సంరక్షించాలి: ఉపసర్పంచ్ కొట్నాక భీంరావు**

**ఆసిఫాబాద్ జులై 22** ప్రజా జ్యోతి కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని కనర్ గాం గ్రామపంచాయతీలో పచ్చదనం పెంపొందించేందుకు బుధవారం "ఇంటింటికి హరిత హారం" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ ఉపసర్పంచ్ కొట్నాక భీంరావు ప్రారంభించి గ్రామస్తులకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటా కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని కోరారు. మొక్కలు నాటడం వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామం పచ్చగా, ఆరోగ్యంగా మారుతుందని తెలిపారు. గ్రామాన్ని హరిత గ్రామంగా తీర్చిద్దేందుకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.



కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ మున్సిపల్ లో నలుగురు కాంట్రాక్టర్లు రెండేళ్లు డిభార్

## ఆదిలాబాద్ మున్సిపల్ పాలక వర్గం ఆమోదం

**ఆదిలాబాద్ బ్యూరో, జులై 22, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ మున్సిపాలిటీ పరిధిలో అప్పగించిన పను లను సకాలంలో పూర్తి చే యని నలుగురు కాంట్రాక్టర్ల ను డిభార్ చేస్తూ, ఈ రెండే ళ్ల కాలంలో మున్సిపాలిటీ పరిధిలో ఎలాంటి టెండర్లు, పనుల్లో పాల్గొన కుండా ఆదిలాబాద్ మున్సిపల్ పాలకవర్గం నిషేధం విధించింది. ఈ మేరకు మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించింది. అదిలా బాద్ పురపాలక సంఘ సాధారణ సమావేశం మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష సతీష్ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు ఈ సమావేశంలో మొత్తం ఐదు అంశాలు అంశాలు ఉండగా, వాటిలో రెండు అంశాలు ఆమోదం పొందగా, మిగిలిన మూడు అంశాలు కేవలం సమాచార నిమిత్తం మాత్రమే కౌన్సిల్ ముందుంచారు. అన్ని అంశాలు ఆమోదించారు. మొదటి అంశంగా, యూసీ ఎఫ్ (అర్బన్ చాలెంజ్ ఫండ్) కింద రూ.68 కోట్లతో మినీ ట్యాంక్ బండ్ నిర్మాణానికి తొలి ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. ఈ ప్రాజెక్టులో రాష్ట్ర ప్రభుత్వ వాటా 25 శాతం, కేంద్ర ప్రభుత్వ వాటా 25 శాతం, మిగిలిన 50 శాతం రుణం (లోన్ ) ద్వారా సమకూర్చే విధంగా ప్రతి పాదనను కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చారు. రెండవ అంశంగా అదిలా బాద్ పట్టణంలో ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడానికి సీ సీ టీ వీ కెమెరాల ఏర్పాటు కో సం జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్ విజ్ఞప్తి మేరకు రూ. 25 లక్షల నిధులు కేటాయించే అంశాన్ని కౌన్సిల్ ఆమోదించింది. మూడవ అంశంగా, గతంలో జిల్లా కలెక్టర్ అనుమతి



తో ఆమోదం పొందిన ఎనిమిది అశాలను కౌన్సిల్‌కు సమాచార నిమిత్తం మాత్రమే తెలియజేశారు. నాలుగవ అంశంగా, న్యూస్‌పేపర్ టెండర్లకు సంబంధించిన బిల్లులను సమాచార నిమిత్తం కౌన్సిల్ ముందుంచారు. ఐదవ అంశంగా, మున్సిపాలిటీలో అప్పగిం చిన పనులను పూర్తి చేయని నలుగురు కాంట్రాక్ట ర్లను రెండేళ్ల పాటు డిబార్ చేస్తూ, ఈ కాలంలో మున్సి పాలిటీ పరిధిలో ఎలాంటి టెండర్లు లేదా పనుల్లో పాల్గొ నకుండా నిషేధించే నిర్ణయాన్ని కౌన్సిల్ ఆమోదించింది. ఈ సమావేశంలో కొందరు సభ్యులు కొన్ని అంశాల పై అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ, మెజారిటీ సభ్యుల మద్దతుతో కౌన్సిల్ నిర్ణయాలు ఆమోదం పొందినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ ప్రకటించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు, మున్సిపల్ వైస్ చైర్మన్ రోహిత్, అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లు, బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎంఐఎం పార్టీలకు చెందిన కౌన్సిలర్లు పాల్గొ న్నారు.

# సోనాల రామాలయానికి ఆటోమేటిక్ టెంపుల్ బెల్ టైమర్ విరాళం



**సోనాల, జులై 22 ( ప్రజాజ్యోతి ):** సోనాల రామాలయంలో రామాలయం మైక్ లో గ్రామమంతా వినబడేలా ప్రతీ గంటకు ఒకసారి చక్కటి ఓంకారం మ్యూజిక్ తో పాటు సమయాన్ని బట్టి గంటలు కొడుతూ సమయాన్ని... ఆ తర్వాత ఒక భగవద్గీత శ్లోకం వినిపించి..ఆ శ్లోకం అర్థం చెప్పే ఆటోమేటిక్ టెంపుల్ బెల్ టైమర్ ను సోనాల కు చెందిన రామాయి నారాయణ ఇద్దరు కుమారులు రామాయి రామ్ ప్రసాద్, రామాయి రణధీర్ విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామాలయం చైర్మన్ సుభాష్ సూర్య ,మాజీ వీడీసీ చైర్మన్ కాని మురళి, శ్రీనివాస్, దీపక్, విజయ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలి..

**ఫిర్యాదులపై తక్షణ స్పందనతో పారదర్శక విచారణ నిర్వహించాలి: మంచిర్యాల డి.సి.పి. భాస్కర్...**



**తాండూర్ జులై 22** ప్రజాజ్యోతిపోలీస్ అధికారులు ఫిర్యాదులపై పారదర్శకంగా విచారణ నిర్వహించి, బాధితులకు నమ్మకం, భరోసా కల్పిస్తూ అండగా నిలవాలని మంచిర్యాల డి.సి.పి భాస్కర్ తెలిపారు. గురువారం తాండూర్ పోలీస్ స్టేషన్‌ను డి.సి.పి సందర్శించారు. స్టేషన్‌కు చేరుకున్న అనంతరం ఆయన పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం రిసెప్షన్, ఐటీ విభాగం సిబ్బంది, ఇతర పోలీస్ సిబ్బంది పనితీరును సమీక్షించి, వారి విధుల నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ హౌస్ అధికారి ఎస్ఐ ప్రసాద్ రావ్ వద్ద నిర్వహిస్తున్న స్టేషన్ రికార్డులు, పెండింగ్ కేసుల వివరాలు మరియు ఇతర రికార్డులను పరిశీలించారు. అలాగే స్టేషన్ నిర్వహణ తీరును సమీక్షించి, సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలు, అవసరాల గురించి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, స్టేషన్‌కు వచ్చే బాధితులు మరియు ప్రజలకు ప్రశాంతమైన, ఆహ్లాదకర మైన వాతావరణం కల్పించాలని సూచించారు. ప్రతి కానిస్టేబుల్ తమ పరిధిలోని గ్రామాలను క్రమం తప్పకుండా సందర్శించి ప్రజలతో మమేకమై శాంతిభద్రతలకు సంబంధించిన సమస్యల ను తెలుసుకోవాలని ఆదేశించారు. విధుల్లో ఉన్న సమయంలో తప్పనిసరిగా లాఠీ వెంట ఉంచుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ, ఎలాంటి పెండింగ్ లేకుండా నిర్వహించాలని ఆదేశించారు. అలాగే చట్టవ్యతిరేక కార్య కలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులు, సిబ్బందికి సూచించారు. ఆయన వెంట బెల్లంపల్లి ఏసిపి కిరణ్ కుమార్, తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దేవయ్య తాండూర్ ఎస్సై ప్రసాదరావు తోపాటు పోలీసు సిబ్బంది ఉన్నారు.

## యువకుడి మృతి కేసు నమోదు

**రామకృష్ణాపూర్,జులై 22(ప్రజా జ్యోతి):** కిష్టంపేట్ గ్రామానికి చెందిన బండి సాగర్ (23) అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందిన ఘటనపై రామకృష్ణాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ నెల 14న గద్దరేగాడిలో తల్లిదండ్రుల వద్ద ఉండగా ఎడమ భుజం వద్ద ఏదో కుట్టినట్లు చెప్పిన సాగర్‌కు అస్వస్థత కలగడంతో మొదట మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి, అనంతరం కరీంనగర్‌లోని ఆసుపత్రికి, తర్వాత హైదరాబాద్ నిమ్స్‌కు తరలించి చికిత్స అందించారు. చికిత్స పొందుతూ జూలై 21న మృతి చెందాడు. పాము కాటు లేదా విషపురుగు కాటు వల్లే మృతి జరిగి ఉండవచ్చని తండ్రి బండి ఎర్రయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆగస్టు 1 న తపస్ మహా ధర్నా గోడపత్రిక ఆవిష్కరణ...




**తాండూర్ జులై 22 ప్రజాజ్యోతి** ఉపాధ్యాయ, ఉద్యోగుల అపరిష్కృత సమస్యల సాధనలో భాగంగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (ౖాఖూ) ఆధ్వర్యంలో ఆగస్టు 1న హైదరాబాద్ లో నిర్వహించనున్న మహా ధర్నాకు సంబంధించిన గోడపత్రికను తపస్ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి భారతి అశోక్ ఈ రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాండూర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ౸ా=జ అమలు, ణూ బకాయిల విడుదల, ఖూ రద్దు--ౄా , ఱాజ 2003 ఉపాధ్యాయులకు ౚూ అమలు, పెండింగ్ ప్రమోషన్లు తదితర సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం ఆగస్టు 1న నిర్వహించే "ఛలో హైదరాబాద్ -- మహా ధర్నా" లో ఉపాధ్యాయులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మ్యాకం రమేష్ , ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు సభ్యులు వినోద్ కుమార్,అనిల్ మరియు ఉపాధ్యాయులు పాల్గొని మహా ధర్నాకు తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

## ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కబడ్డీ క్రీడాకారుడి మృతి.



**తాండూర్: జులై 22 ప్రజాజ్యోతి** తాండూర్ మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన రాష్ట్రస్థాయి కబడ్డీ ఆటగాడు బండి సాగర్ (30) హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. వారం రోజుల క్రితం పాము కాటుకు గురై హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ నిన్న రాత్రి మృతి చెందాడు. బండి సాగర్ కు భార్య సాయి శ్రీ, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. కబడ్డీ క్రీడాకారుడి మృతి పట్ల మండలంలోని పలువురు నాయకులు సంతాపం తెలియజేశారు.

# బురదలోనే బతుకుబండి..!

## మారేపల్లి--సర్కెపల్లి రహదారి దుస్థితి.. రాకపోకలకు తీవ్ర అంతరాయం





**వాంకిడి, జూలై 22 ప్రజా జ్యోతి** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని మారేపల్లి--సర్కెపల్లి గ్రామాలను కలిపే ప్రధాన రహదారి వర్షాలతో పూర్తిగా బురదమయంగా మారి ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిస్తోంది. ప్రతి ఏడాది వర్షాకాలంలో ఇదే పరిస్థితి పునరావృతమవుతున్నప్పటికీ శాశ్వత పరిష్కారం లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల కురిసిన వర్షాలతో రహదారి మొత్తం బురదతో నిండిపోవడంతో ఆటోలు, ద్విచక్ర వాహనాలు బురదలో కూరుకుపోతున్నాయి. కొన్ని చోట్ల ప్రయాణికులు వాహనాలు దిగిపోయి తోసుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎద్దుల బండ్లు కూడా నెమ్మదిగా ప్రయాణించాల్సి వస్తుండటంతో ఈ రహదారి దుస్థితి స్పష్టమవుతోంది. మారేపల్లి, సర్కెపల్లి గ్రామాల ప్రజలకు ఇదే ప్రధాన రహదారి కావడంతో ఉద్యోగులు, రైతులు, మహిళలు, విద్యార్థులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపాటి వర్షానికే రహదారి మట్టికాలువగా మారిపోవడంతో ప్రయాణం ప్రమాదకరంగా మారుతోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయాధారిత ప్రాంతమైన ఈ గ్రామాల్లో పత్తి, సోయాబీన్, మొక్కజొన్న తదితర పంటలు సాగు చేసే రైతులు ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు పొలాలకు తరలించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంటలను మార్కెట్‌కు తీసుకెళ్లే సమయంలో రవాణా ఖర్చులు పెరగడంతో పాటు ఆలస్యంగా చేరడం వల్ల నష్టాలు వాటిల్లుతున్నాయని రైతులు చెబుతున్నారు. వర్షాకాలంలో విద్యార్థులు బురదలో నడుచుకుంటూ పాఠశాలలకు వెళ్లాల్సి వస్తోంది. యూనిఫాంలు మురికిగా మారడం, సమయానికి పాఠశాలకు చేరుకోలేకపోవడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ గ్రామానికి చేరుకోవడమే సవాలుగా మారుతోందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ప్రతి ఎన్నికల సమయంలో రహదారిని బీటీ రోడ్డుగా నిర్మిస్తామని హామీలు ఇస్తున్నప్పటికీ అమలుకు మాత్రం నోచుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఎన్నిసార్లు అధికారులకు వినతిపత్రాలు సమర్పించినా ఫలితం లేకపోయిందని వాపోతున్నారు. మారేపల్లి సర్కెపల్లి రహదారిని వెంటనే గ్రావెల్‌తో మరమ్మతులు చేసి రాకపోకలు పునరుద్ధరించాలని, ప్రత్యేక నిధులు కేటాయించి శాశ్వతంగా బీటీ రహదారిని నిర్మించాలని, నీటి పారుదల కాలువలు ఏర్పాటు చేసి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులను కోరుతున్నారు.

# రాహుల్ గాంధీ అరెస్ట్ అప్ర జాస్వామికం





పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణుల నిరసన

**ఎంపీ నగేష్ క్యాంపు కార్యా లయం ఎదుట బైఠాయింపు**

**అడ్డుకున్న పోలీసులు**

**అరెస్ట్ చేసి స్టేషన్ కు తర లింపు**

**కేంద్రం తీరుపై భగ్గుమన్న కాంగ్రెస్ నాయకులు**

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 22, (ప్రజా జ్యోతి)** డిల్లీ లో విద్యార్థులు, యువ త పై పోలీసులు జరిపిన లా ఠీ చార్జి కి నిరసన తెలుపు తున్న రాహుల్ గాంధీని అరెస్ట్ చేయడం అప్రజాస్వామి కమని బోథ్ అసెంబ్లీ ఇంచార్జి ఆడె గజేందర్, మాజీ డీసీ సీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్ అన్నారు. పార్లమెంట్ ప్రతి పక్షనేత రాహుల్ గాంధీ అరెస్టును నిరసిస్తూ బుధవారం ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ శ్రేణులు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా చేపట్టారు. కేంద్ర ప్రభు త్వ ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలను ఖండిస్తూ అంబే ద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖా మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ రాజీనామ చేయాలంటూ శాంతియు తంగా ఆందోళన నిర్వహిస్తు న్న విద్యార్థులపై లాఠీ చార్జీ చేయడాన్ని ఖండించారు. ఢిల్లీలో విద్యార్థుల పోరాటా నికి సంఘీభావంగా నిలిచి నిరసన తెలుపుతున్న రాహుల్ గాంధీ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని అ న్నారు. కేంద్రంలోని బీజేపీ సర్కారు బ్రిటిష్ పాలనను తలపిస్తోందని విమర్శించారు. అనంతరం అక్కడి నుం డి ఎంపీ నగేష్ క్యాంపు కార్యాలయానికి చేరుకుని కార్యాలయం ముందు నిరసన తెలిపారు. నీట్ లీకేజీ విష యంలో కేంద్ర ప్రభుత్వం ని ర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. నీట్ లీ కేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర వి ద్యాశాఖ మంత్రి ధర్మేందర్ ప్రధాన్ తక్షణమే రాజీనా మా చేయాలని డిమాండ్ చేశారు. అక్కడే బైఠాయించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరే కంగా నినాదాలు చేశారు. పోలీసులు నిరసన తెలుపు తున్న పలువురు కాంగ్రెస్ నే తలను అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్ర మంలో ఆత్మ కమిటీ చైర్మన్లు గిమ్మ సంతోష్ రావు,రాజు యాదవ్ ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఖిజార్ పాషా, నా యకులు అల్లూరి సంజీవ రెడ్డి లీగల్ సెల్ అధ్యక్షులు మంగేష్ దేవతడే, పరమేశ్వర్, డేర కృష్ణారెడ్డి,బెజ్జంకి అనిల్ కుమార్ మాధవ్ పటేల్, గౌలి సంజీవ్ కుమా ర్, దేవిదాస్ చారి ,అక్తర్ అలీ, లక్ష్మారెడ్డి హిమాభిషేక్ రెడ్డి ,కౌన్సిలర్ అన్నపూర్ణ ఇమ్రాన్ రమేష్ యాదవ్ మందాకిని తొడసం దౌలత్ రావు, వెంకట యాదవ్ అరవింద్, అశోక్, దేవిదాస్, అనుబంధ సంఘాలనాయకులు, యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యూఐ, సేవా దళ్ నాయకులు, కార్యకర్త లు తదితరులు పాల్గొన్నారు.

# విద్య ద్వారానే పిల్లల్లో మా నసిక ధైర్యం

**బాలికలు కరాటే విద్య నేర్చుకోవాలి**

**జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి రాజేంద్ర ప్రసాద్**





**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 22, (ప్రజా జ్యోతి)**విద్య ద్వారా నే పిల్లల్లో మా నసిక ధైర్యం పెంపొందుతుందని, మానవ మృగాల నుండి రక్షణ కోసం ప్రతి బాలిక కరాటే విద్య తప్పకుండా నేర్చుకోవాలని జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి రాజెంద్ర ప్రసాద్ అన్నారు. బుధవారం జిల్లా మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం అదిలాబాద్ ఆధ్వర్యం లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉట్నూర్ మండలం శ్యాంపూర్ గ్రామంలో ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో భాగంగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి రాజేంద్రప్రసాద్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వి ద్యార్థులకు బాలల రక్షణ చ ట్టాలు, ఫోక్సో చట్టం 2012, చైల్డ్ సేఫ్టీ, సేఫ్ టచ్ అన్ సేఫ్ , లైంగిక వేధింపుల నుండి రక్షణ, ఫిర్యాదు చేసే విధానం మరియు చట్టంలోని సెక్షన్లను గురించి అత్యవసర సహాయ హెల్ప్‌లైన్ నంబ ర్ల 100,1098, 181 గురించి చెబుతూ ముఖ్యంగా బాలికలు ఈ టోల్ ఫ్రీ నెంబర్‌లను అత్యవసర సమయంలో ఉపయోగించుకునేలా దగ్గర ఉంచుకోవాలని సూచించారు. ఎలాంటి సమస్యలు ఉన్న పాఠశాలలో ఉన్నగర్ల్ ఫ్రెండ్ టీచర్‌కి తెలపాలని తెలిపారు. బాలికలు కరాటే విద్యను నేర్చుకోవా లని, కరాటే విద్య ద్వారా పిల్లల్లో మానసిక ధైర్యం పెంపొదుతుందని తెలిపారు. పిల్లలు సోషల్ మీడియాకు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండి చదువు పట్ల ఆసక్తి చూపాలని, మంచి ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. ఉపాధ్యాయులకు ఫోక్సో చట్టం 2 012, ఫోక్సో నిబంధనలు 2020 గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు చౌహాన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రూ 12.5 లక్షల విలువచేసే 105 మొబైల్ ఫోన్లు బాధితులకు తిరిగి అందజేత

**జిల్లాలో బాధితులు పోగొట్టు కున్న,చోరికి గురైన మొబైల్ ఫోన్లుంమొబైల్ ఫోన్ పోయిందా సీ ఈ ఐ ఆర్ లో ఫిర్యాదు చేయాలి**

**మొబైల్ ఫోన్లు తిరిగి రాబట్టడం కోసం ప్రత్యేక బృందం ఏర్పాటు జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు ధన్యవాదాలు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**పట్టణంలో బస్టాండ్, రైల్వే స్టేషన్, మార్కెట్, రిమ్స్ ప్రదే శాలలో ప్రత్యేక చర్యలు**

**పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ తిరిగి పొందిన సందర్భంగా హర్షం వ్యక్తం చేసిన బాధితులు**



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 22, (ప్రజా జ్యోతి)** మొబైల్ ఫోన్ లేనిదే ఎలాంటి పని జరగని ప్రస్తుత సమాజంలో మనకు అత్యంత విలువైనది, తక్కువ సమయంలో ఎక్కువ పని చేసే సాంకేతిక పరికరం మొబైల్ ఫోన్. మొబైల్ ఫోన్ లో అ న్ని వివరాలు, అన్ని జ్ఞాపకా లు, అన్ని లావా దేవీలకు సంబంధించిన అప్లికేషన్లు ఉంటాయి, సాధారణంగా ప్రజలు మొబైల్ ఫోన్లు పోగొ ట్టుకోవడం, దొంగలిం చబడటం జరుగుతుంది. పోగొట్టు కున్న వాటిని పొందాలంటే, బాధితులు వెంటనే అనే వెబ్సైట్ లో లేదా దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలియజేశారు. ఆదిలాబాద్ జిల్లా లో ఇలా పోగొట్టుకు న్న మొబైల్ ఫోన్లను తిరిగి సంపాదించడం కోసం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐ పి ఎస్ ప్రత్యేకంగా రికవరీ బృం దాన్ని ఏర్పాటు చేశారని, ఇలా జిల్లా ఎస్పీ ఆదేశాల తో వీరు వివిధ రాష్ట్రాల నుండి,జిల్లాల నుండి బాధితులు పోగొట్టుకున్న, దొంగ లించబడినటువంటి 105 మొబైల్ ఫోన్‌లను తిరిగి రాబట్టడం జరిగింది. మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులు దాదాపు మధ్యతరగతి కుటుంబీకులు, బీదవారు వారు ఎంతగానో కష్టపడి కొనుక్కున్న మొబైల్ ఫోన్ను తిరిగి వారికి అందజేయాలని సదుద్దేశంతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ఈ బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యంగా మొబైల్ ఫోన్ దొంగతనాలు జరిగే ప్రాంతాలు రైతు బజార్, రిమ్స్, రైల్వే స్టేషన్, బస్టాండ్, ఇళ్లలో దొంగతనాలు, బంధువులకు ఫోన్ చేస్తానంటూ ఫోన్ తస్కరించడం లాంటివి జరుగుతున్నాయని, వాటి వల్ల అప్రమత్తంగా ఉండాలని జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. మొబైల్ ఫోన్లను తిరిగి ఇచ్చే క్రమంలో బుధవారం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ సమావేశం మందిరంలో ఆదిలాబాద్ జిల్లాలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న, చోరీకి గురైనటువంటి బాధితులకు 105 మొబైల్ ఫోన్లు (దాదాపు 12.5 లక్షల విలువ చేసే ) వివిధ ప్రాంతాల నుండి తెప్పించి బాధితులకు తిరిగి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను తిరిగి అందుకున్న బాధితులు సంతోషం వ్యక్తం చేస్తూ, జిల్లా ఎస్పీకి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ప్రతి నెల రోజుల లో పోగొట్టుకున్నటువంటి మొబైల్ ఫోన్లను తిరిగి రాబట్టి బాధితులకు అందజేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. బాధితులు మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న వెంటనే దగ్గర్లో ఉన్న సంబంధిత పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని తెలిపారు. మొబైల్ దొంగతనాలు జరిగే క్రమంలో వారిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. మొబైల్ ఫోన్ దుకాణాల యజమానులు, రిపేరింగ్ దుకాణాల యజమానులు, మొబైల్ ఫోను కొనే ముందు మొబైల్ ఫోన్ యజమాని అనుమతి సరైన పత్రాలు తీసుకోవాలి, దొంగ మొబైల్ ఫోన్లు కొన్న ఎడల వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఇదివరకే దొంగతనం పై ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఒక కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పరిపాలన పి మౌనిక ఐపీఎస్, అదిలాబాద్ డి.ఎస్.పి ఎల్ జీవన్ రెడ్డి, ప్రత్యేక బృందం సభ్యులు ఆర్ఎస్ఐ పి గోపి కృష్ణ, మజీద్, అన్వేష్, నవనీత్, జుబేర్ మరియు ఇజాజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సవరణ ప్ర క్రియ (సర్) ను పరిశీలించిన ఏఎంసీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 22, (ప్రజా జ్యోతి)**తాంసి మండలం వడ్డాడి , బండల్ నాగాపూర్, సావర్గాం, జామిడి, గోట్కూరి గ్రా మాల్లో చేపడుతున్న ఓటరు జాబితా సవరణ ప్రక్రియ(స ర్) ను ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసి) చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భం గా గ్రామాల్లో పోలింగ్ స్టేషన్ల వారీగా జరుగుతున్న ప్రక్రియ వివరాలను ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. గడు వులో గా ఎస్ ఐ ఆర్ ప్రక్రియ లో ఫారాలు నింపక పోతే ఓ టు పోయే ప్రమాదం ఉందని, బీఎల్ఓలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అప్రమ త్తంగా ఉండాలని సూచించారు. రానున్న రోజుల్లో ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకం ఓటు హక్కు వినియోగం పైనే ఆధారపడి ఉంటుందని, ఓటు హక్కును వినియో గించు కోని వారికి ప్రభుత్వ పథకాలు అందవని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు అశోక్, బండే గంగాధర్, ఎస్.కె. మతిన్, ఉప సర్పంచ్ గణేష్, తాంసి మండల అధ్యక్షుడు కౌడాల సంతోష్, ఆత్మ మెం బర్ కౌడాల నారాయణ, నాయకులు శ్రీధర్ రెడ్డి, వెంకన్న, సురేష్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కేమ హనుమాన్, దేవల గంగాధర్, సొర్గామ జీవన్, గంగాధర్, పురుషోత్తం,నర్సింగ్, బాపు రెడ్డి, సుభాష్ రెడ్డి, నరోత్తం రెడ్డి, వికాస్ రెడ్డి, ఎండి కమ్రుద్దీన్, నిమ్మల మల్లయ్య, ఎస్.కె. అష్వా క్, బెజ్జంకి రోహిత్, ఇస్మాయిల్, తాటి అశోక్, ఆకుల సునీల్, కె. అశోక్, ఎన్. రవి లతో పాటు రైతులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ రైతులతో ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**మామడ జూలై 23 ( ప్రజా జ్యోతి)** రసాయనిక ఎరువు లు, పురుగుమందు లకు బదులుగా సహజసిద్ధమైన ఎరువులతో సేంద్రి య వ్యవసాయం చేస్తున్న రైతులతో బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సేంద్రియ వ్యవసాయం చేస్తున్న రైతులు ఎదుర్కొం టున్న సమస్యలు, ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు... రైతుల ఆదాయం పెరగడంతో పాటు ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తికి సేంద్రియ వ్యవసాయం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రశేఖర్ గారు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ గౌతమ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల పై లాఠీచార్జి హే యమైన చర్య

**కేంద్ర మంత్రి రాజీనామా చేయాల్సిందే**

**తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు గోడం గణేష్**



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 22, (ప్రజా జ్యోతి)** న్యూఢిల్లీ జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలిపిన విద్యార్థిని,విద్యార్థుల పై నిరుద్యోగులపై పోలీసులు లాఠీ చార్జ్ చేయడం హేయమైన చర్య దీనిని ఆదివాసి హక్కుల పోరాట సమితితుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నాం అని తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గోడం గణేష్ అన్నారు. ఈ సందర్భంగా గోడం గణేష్ మాట్లాడుతూ జంతర్ మంతర్ వద్ద వివిధ నియామక పరీ క్షల్లో జరిగిన ప్రశ్నాపత్రాల లీకులు, ఉద్యోగాల భర్తీలో జరిగిన అవక తవకలపై కేంద్ర విద్యా శాఖ మంత్రి ధ ర్మేంద్ర ప్రధాన్ తన పదవికి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నిరుద్యోగ యువత శాంతియుతంగా ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థిని విద్యార్థుల పై పోలీసులు లాఠీచార్జ్ చేయడం అత్యంత హేయమైన చర్య అని తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు గోడం గణేష్ తీవ్రంగా ఖండించారు.ఈ ఘటనలో పలువురు వి ద్యార్థిని, విద్యార్థులు, నిరు ద్యోగ యువత గాయ పడ్డారని, కొందరికి రక్తస్రావం వచ్చేవరకు కొట్టారని, ఇవి అత్యంత దుర్మార్గమైన చర్య అని అన్నారు. తమ భ విష్యత్తు కోసం న్యాయం కో రుతున్న విద్యార్థులపై బల ప్రయోగం చేయడం ప్రజా స్వామ్య స్ఫూర్తికి విరుద్ధం అన్నారు. యువత ప్రశ్నిస్తే సమాధానాలు ఇవ్వాల్సిన కేంద్ర ప్రభుత్వం, వారిపై లాఠీలు ఎత్తడం, ఝుళి పించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. విద్యార్థు లకు మద్దతుగా నిలబడ్డ ప్రతిపక్ష నేతలను కూడా అక్ర మంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. దేశ వ్యాప్తంగా వరుసగా ప్రశ్నాపత్రాల లీకులు, నియామకాల్లో జాప్యం, నిరుద్యోగ సమస్యలపై యువత తీవ్ర ఆవేదన వ్యక్తం చే స్తున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం వాటికి సమర్థవంతమైన పరిష్కారం చూపడంలో విఫలమైందని ఆయన విమర్శించారు. విద్యార్థుల సమస్యలను వినకుండా అణచివేత చర్యలకు పాల్పడ టం సరైన విధానం కాదన్నా రు. ఇప్పటికైనా కేంద్ర ప్రభు త్వం వెంటనే ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ చేప ట్టి వివరాలు వెల్లడించి, గాయపడిన విద్యార్థులకు అవసరమైన వైద్య సహాయం అందించాలని, అలాగే ప్ర శ్నాపత్రాల లీకుల పై కఠిన చర్యలు తీసుకుని, పారద ర్శకంగా నియామక ప్రక్రియలు నిర్వహించి నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్ర ధాన్ లు నైతిక బాధ్యత వ హించి వెంటనే తమ పద వులకు రాజీనామా చేయాలని గోడం గణేష్ డిమాండ్ చేశారు.యువత గొంతును అణచివేయడం ద్వారా సమస్యలు పరిష్కారం కావని, ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ప్రతి పౌరుడికీ ఉందనేది పాలకులు గుర్తించాలని, విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను గౌరవించి, వారికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివే యాలి డిమాండ్ చేశారు.

# విద్యార్థుల పై లాఠీచార్జి హేయమైన చర్య

**కేంద్ర మంత్రి రాజీనామా చేయాల్సిందే**

**తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు గోడం గణేష్**

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 22, (ప్రజా జ్యోతి)** న్యూఢిల్లీ జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలిపిన విద్యార్థిని, వి ద్యార్థుల పై నిరుద్యోగులపై పోలీసులు లాఠీ చార్జ్ చేయడం హేయమైన చర్య దీనిని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నాం అని తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గోడం గణేష్ అన్నారు. ఈ సందర్భంగా గోడం గణేష్ మాట్లాడుతూ జంతర్ మంతర్ వద్ద వివిధ నియామక పరీక్షల్లో జరిగిన ప్రశ్నాపత్రాల లీకులు, ఉద్యోగాల భర్తీలో జరిగిన అవక తవకలపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధ ర్మేంద్ర ప్రధా న్ తన పదవికి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నిరుద్యోగ యువత శాంతి యుతంగా ప్రజాస్వామ్యబద్ధంగా నిరస న వ్యక్తం చేస్తున్న విద్యార్థిని విద్యార్థుల పై పోలీసులు లాఠీచార్జ్ చేయడం అత్యంత హేయమైన చర్య అని తుడుం దెబ్బ రాష్ట్ర అధ్య క్షుడు గోడం గణేష్ తీవ్రంగా ఖండించారు. ఈ ఘటన లో పలువు రు విద్యార్థిని, విద్యార్థులు, నిరుద్యోగ యువత గాయ పడ్డారని, కొందరికి రక్తస్రావం వచ్చేవరకు కొట్టారని, ఇవి అత్యం త దుర్మా ర్గమైన చర్యలు అని అన్నారు. తమ భవిష్యత్తు కోసం న్యాయం కోరుతున్న విద్యార్థులపై బల ప్రయోగం చేయడం ప్రజా స్వామ్య స్ఫూర్తికి విరుద్ధం అన్నారు. యువత ప్రశ్నిస్తే సమాధా నాలు ఇవ్వా ల్సిన కేంద్ర ప్రభుత్వం, వారిపై లాఠీలు ఎత్తడం, ఝుళి పించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. విద్యార్థులకు మద్దతు గా నిల బడ్డ ప్రతిపక్ష నేతలను కూడా అక్రమంగా అరెస్టు చేయడా న్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. దేశ వ్యాప్తంగా వరుసగా ప్రశ్నాపత్రాల లీకులు, నియామకాల్లో జాప్యం, నిరుద్యోగ సమస్య లపై యువత తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నప్పటికీ, కేంద్ర ప్రభు త్వం వాటికి సమర్థవంత మైన పరిష్కారం చూపడంలో విఫలమైం దని ఆయన విమర్శించారు. విద్యార్థుల సమస్యలను వినకుండా అణచివేత చర్యలకు పాల్పడటం సరైన విధానం కాదన్నారు. ఇప్ప టికైనా కేంద్ర ప్రభు త్వం వెంటనే ఈ ఘటనపై పూర్తి స్థాయి వి చారణ చేప ట్టి వివరాలు వెల్లడించి, గాయపడిన విద్యార్థులకు అ వసరమైన వైద్య సహాయం అందించాలని, అలాగే ప్రశ్నాపత్రాల లీకుల పై కఠిన చర్యలు తీసుకుని, పారద ర్శకంగా నియామక ప్రక్రియలు నిర్వహించి నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనలకు నైతిక బాధ్యత వహిస్తూ కేం ద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్ర ధాన్‌లు నైతిక బాధ్యత వహించి వెంటనే తమ పద వులకు రాజీనా మా చేయాలని గోడం గణేష్ డిమాండ్ చేశారు. యువత గొంతు ను అణచివేయడం ద్వారా స మస్యలు పరిష్కారం కావని, ప్రజా స్వామ్యంలో ప్రశ్నించే హక్కు ప్రతి పౌరుడికీ ఉం దనేది పాలకులు గుర్తించాలని, విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను గౌరవించి, వారి కి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి డిమాండ్ చేశారు.

# ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశం ప్రతి ఒక్క పోలీసు కు ఉండాలి

**వర్షాకాలం సందర్భంగా నదులు, వాగులు, వంకలు, బ్రిడ్జిల వద్ద అప్రమత్తంగా ఉండాలి**

**విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థ మరింత పట్టిష్టంగా అమలు కావాలి సిబ్బంది సూచనలు ఇచ్చిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**సిబ్బంది ప్రతి ఒక్కరికి జవాబుదారీతనం, క్రమశిక్షణ, నిజాయితీ తప్పనిసరి**

**జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీసు సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం.**

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 22, (ప్రజా జ్యోతి)** ప్రజలకు మంచి చేయాలనే ఆలోచన ప్రతి ఒక్క పోలీసు కు ఉండాలని, వర్షాకాలం సందర్భంగా నధులు, వాగులు, వంకలు, బ్రిడ్జిల వద్ద అప్రమత్తంగా ఉండాలని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. బుధ వారం జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీసు సిబ్బందితో జిల్లా ఎ స్పీ అఖిల్ మహాజన్ ఐపి ఎస్ ప్రత్యేక వీడియో కాన్ఫరె న్స్ ద్వారా మాట్లాడి పలు సూచనలు ఇచ్చారు. ఈ కా ర్యక్రమంలో జిల్లాలో ఉన్న ప్రతి ఒక్క పోలీసు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలీస్ స్టేషన్లో వారిగా కార్యాలయాల వారిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ స మాజంలో పోలీసుకు ఉన్న కీర్తి ప్రతిష్టలు మరింత పెరిగే లా విధుల నిర్వర్తన చేపడు తూ, సమాజా నికి మంచి చేసే ఉద్దేశం ప్రతి ఒక్క పోలీ సులకు ఉండాలని సూచిం చారు. ముఖ్యంగా ప్రజల పట్ల గౌరవం, వారి సమస్యల పట్ల బాధ్యత తప్పని సరిగా ఉండాలని తెలిపారు. ప్రతి ఒక్క సిబ్బందికి జవా బుదారీతనం, క్రమశిక్షణ, నిజాయితీతో ఉండాలని సూచించారు. విపిఒ విధానాన్ని అమలు చేస్తూ సమాచార వ్యవస్థలు పటిష్టం చేసుకోవాలని, అసాంఘిక కార్యక లాపాలు చట్ట వ్యతిరేక కార్యక లాపాలు జరగకుండా పర్యవేక్షించాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా గంజాయి, గుడుంబా ఇలాంటివి లేకుండా పర్యవేక్షించాలన్నారు. రాత్రి సమయాలలో గస్తీ నిర్వహిస్తూ ఆర్థిక నేరాల ని యంత్రణ చేపట్టాలని తెలి పారు. మండలాల వారీగా ఓపెన్ డ్రింకింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ, ట్రాఫిక్ నియమాలు ఉల్లం ఘించ కుండా పర్యవేక్షించా లన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ వారి సమస్యలను పరిష్కరించే విశాఖ కృషి చేయాలని అన్నారు. ముఖ్యంగా రౌడీ షీ టర్స్, సస్పెక్ట్ షీటర్స్, హిస్టరీ సీటర్స్ పై నిరంతర నిఘా ఏర్పాటు చేసి చట్ట



వ్యతిరేక కార్యకలాపాలు జరగకుండా పర్యవేక్షించాలన్నారు. ప్రతి గ్రామాన్ని సందర్శిస్తూ గ్రామ గ్రామాలలో పోలీసుకు, ప్రజలకు ఉన్న సత్సంబంధాలు మెరుగుపరచాలని తెలిపారు. నేరస్తులతో కఠినంగా వ్యవహరించాలని, నేరం చేసిన వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరిం చారు. ప్రతి పోలీసులకు యూనిఫామ్ గౌరవం అందిస్తుందని, విధులలో చక్కటి యూనిఫామ్ ధరించాలని తెలిపారు. రోడ్డు ప్రమా దాలను అరికట్టడానికి జాతీయ రహదారులలో రోడ్డుపై దాబాల వద్ద పార్కింగ్ జరగకుండా ఖచ్చితమైన చర్యలు చేపట్టాలని తెలిపారు రాబోయే ఆరు నెలల కాలంలో రోడ్డు ప్రమాదాలను మరింత అరికట్టేలా కృషి చే యాలని తెలిపారు. వీలైనం తవరకు సిబ్బందికి వీక్లీ ఆఫ్ ఇచ్చేలా ప్రయత్నించాలని పోలీసు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి పి మౌనిక ఐ పీఎస్, ఉట్నూర్ ఏఎస్పీ రు త్విక్ సాయి కొట్టె ఐపీఎస్, డీఎస్పీలు ఎల్ జీవన్ రెడ్డి, వెంకట నరసయ్య, కమతం ఇంద్రవర్ధన్, ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్, సివిల్, వింగ్స్, ప్రతి ఒక్క పోలీసు సిబ్బంది వీడియో కాన్ఫ రెన్స్ ద్వారా పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ పతాక ఆమోద దినోత్సవం



**బోథ్, జూలై 22 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని నాగ భూషణం మెమోరియల్ స్కూల్ లో బుధవారం జాతీయ పతాక ఆమోద దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ 1947 జూలై 22న భారత రాజ్యాంగ సభ భారత జాతీయ పతాకమైన తిరంగాను అధికారికంగా ఆమోదించిన చారిత్రాత్మక సందర్భాన్ని విద్యార్థుల కు తెలియజేశారు. ముఖ్యంగా మన జాతీయ పతాకాన్ని ఎల్లప్పుడూ గౌరవంతో, గర్వంతో, దేశభక్తి భావంతో చూడాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్న రు.

## ప్రజాస్వామ్యంలో బెదిరింపులకు తావులేదు

**: జిల్లా యువజన కాంగ్రెస్**

**సోషల్ మీడియా దుర్వినియోగంపై ఆసిఫాబాద్ సీఐకి ఫిర్యాదు**

**అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్**





**ఆసిఫాబాద్ జూలై 22 (ప్రజా జ్యోతి)** ప్రజాస్వామ్యంలో విభేదాలు సహజమే అయినప్పటికీ బెదిరింపులు, అసభ్య పదజాలం, హింసను ప్రేరేపించే వ్యాఖ్యలకు స్థానం లేదని కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఆదేశాల మేరకు జిల్లా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో సీఐకి ఫిర్యాదు చేశారు. జూలై 18న సరూర్‌నగర్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ యువ సంగ్రామ్ సభ అనంతరం గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీలపై సోషల్ మీడియాలో అభ్యంతరకర, అవమానకర, బెదిరింపు వ్యాఖ్యలు చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బురస వెంకటేష్, జిల్లా అధికార ప్రతినిధి నితిన్, అసెంబ్లీ కోఆర్డినేటర్ ఏలగల సాయికుమార్, అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ టేకం భీమేష్, ఆసిఫాబాద్ మండల అధ్యక్షుడు వినోద్, టౌన్ అధ్యక్షుడు ప్రభాకర్, వాంకిడి మండల ఇన్‌చార్జి అధ్యక్షుడు ఉప్పల కృష్ణ, సిర్పూర్ మండల అధ్యక్షుడు తరుణ్, కాగజ్‌నగర్ ఇన్‌చార్జి పట్టణ అధ్యక్షుడు అఖిల్ అహ్మద్, అసెంబ్లీ కార్యదర్శి పార్వతి సాయి, నాయకులు బాలు నాయక్, ఏండ్ల రవి, బాను తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో హౌస్ హోల్డ్ సప్లాయిస్ శిక్షణకు అభ్యర్థుల ఎంపిక



**కడెం, జూలై 22, (ప్రజా జ్యోతి)** కడెం మండల కేంద్రంలో బుధ వారం ఎంటర్ ప్రెన్యూర్ షి ప్ డెవలప్ మెంట్ ఇన్ స్టి ట్యూట్ ఆఫ్ ఇండియా (ఇ డి ఐ ఐ) ఆ ధ్వర్యంలో నిర్వహించనున్న హౌస్ హోల్డ్ సప్లాయిస్ తయారీ శిక్షణ కార్యక్రమానికి సంబంధించి అభ్యర్థుల ఎంపిక (ఇంట ర్వ్యూలు) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కడెం ఏ ఎస్ ఐ మాన్సింగ్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా హైటో కోస్ కోఆర్డి నేటర్ వెంకట్, ముఖ్య అతిథులుగా హాజర య్యారు. అలాగే ట్రైనర్ లావణ్య, ఇ డి ఐ ఐ మాస్టర్ ట్రైనర్ అలేఖ్య, లైవ్లీహుడ్ కోఆర్డినేటర్ ప్రశాంత్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇడి ఐ ఐ ప్రాజెక్ట్ ఆఫీసర్ బుక్య దేవేందర్ మాట్లాడుతూ ఈ శిక్షణ 26 రోజుల పాటు పూర్తిగా ఉచితంగా నిర్వ హించబడుతుందని తెలిపారు. శిక్షణను శ్రద్ధగా నేర్చు కుని స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించు కోవాలని, సొంత వ్యాపార సంస్థలను స్థాపించి ఆర్థికంగా ఎదగాలని మహిళల కు సూచించారు. ఈ శిక్షణలో అలోవె రా సోప్, గోట్ మిల్క్ సోప్, నీమ్ ఆయిల్ సోప్, తులసి సోప్, డిటర్జెంట్ పౌడర్, ఫ్లోర్ క్లీనర్, డిష్‌వాష్ లిక్విడ్, వాషింగ్ మెషిన్ లిక్విడ్, హ్యాండ్‌వాష్, వాష్ బార్ సబ్బులు తదితర గృహోప యోగ ఉత్పత్తుల తయారీ పై సిద్ధాంత, ప్రాయోగిక శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఏఎస్ఐ మాన్సింగ్ మాట్లాడుతూగృహోపయోగ ఉత్పత్తులకు ప్రస్తుతం మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి సాధించాలని సూచించారు. వెంకట్ మాట్లాడుతూ, శిక్షణకు ప్రతిరోజూ క్రమం తప్పకుండా హాజరై పూర్తి నై పుణ్యాలను సాధించి, వాటిని ఉపాధి అవకాశాలుగా మలుచుకుని సొంత వ్యా పారాలు ప్రారంభించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని శిక్షణపై ఆసక్తి కనబరిచారు. గ్రామీణ మహిళల ఆర్థిక సాధికారతకు ఈ శిక్షణ దోహద పడు తుందని నిర్వాహకులు తెలిపారు.

# లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ గాయపరిచి అరెస్టు చేయడం ప్రజాస్వామీకం

**ఖానాపూర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ప్రెస్ మీట్**



**ఖానాపూర్, జూలై 22 (ప్రజా జ్యోతి)**న్యూ ఢిల్లీలోని లోక్ కళ్యాణ్ మార్గ్‌లో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ అధికారిక నివాసం వెలుపల విద్యార్థుల నిరసనలపై పోలీసులు చేపట్టిన కఠిన చర్యలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎంపీలతో కలిసి నిర్వహించిన ధర్నా సందర్భంగా లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకుని గాయపరిచి అక్కడి నుంచి తరలించిన ఘటనను ఖండిస్తూ, ఖానాపూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జంగిలి శంకర్ ఆధ్వర్యంలో డిసిసి అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే వేడ్మ బొజ్జు పటేల్ ఆదేశానుసారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజాస్వామ్య దేశంలో ప్రజా సమస్యలపై శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిందని, అలాంటి పరిస్థితుల్లో ప్రతిపక్ష నాయకుడిని అదుపులోకి తీసుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. ప్రజల గొంతును అణిచివేసే చర్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని పలువురు వ్యాఖ్యానించారు టీపీసీసీ కార్యాచరణ లో భాగంగా నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే వేడ్మ బొజ్జు పటేల్ ఆదేశానుసారం రాహుల్ గాంధీ కి మద్దతు గా రేపటి నుండి శాంతి యుత నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు రాజురా సత్యం,డిసిసి అధికార ప్రతినిధి ధోనీకెని దయనంద్, డిసిసి కార్యదర్శి అంకం రాజేందర్,పెంబి సర్పంచ్ స్వామి, పిఏసిఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు షబ్బీర్ పాషా,కదర్ల గంగా నర్సయ్య,అమనుల్లా ఖాన్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు బాణవత్ గోవింద్, ఎస్ సి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రసమల్ల అశోక్, ఎస్ సి సెల్ మండల అధ్యక్షులు సంగర్తి రాజన్న, ఎస్ సి సెల్ జిల్లా నాయకులు శ్రీను,జిల్లా నాయకులు మదిరే సత్యనారాయణ,నబి ఖాన్,లక్ష్మి పతి గౌడ్,ధర్మ రాజు,శ్రీనివాస్ ఖానాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అనుబంధ సంఘాల తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ వెంకటేశ్వర ఆలయంలో 25న ఏకాదశి మహోత్సవం

**సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం**

**వేద పండితులు చక్రపాణి నరసింహమూర్తి**

**ఖానాపూర్ జూలై 22 (ప్రజా జ్యోతి)** హైందవ సాంప్రదాయంలో ఆధ్యాత్మిక భావనలో భగవత్ ఆరాధన చేసే తొలి ఏకాదశి ఈనెల 25న ఉత్తర వాహిని గౌతమి నది తీరాన నిర్మల్ జిల్లా ఖానాపూర్ శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు వేద పండితులు ఆలయ పురోహితులు డాక్టర్ చక్రపాణి నరసింహమూర్తి ఆలయ కమిటీ అధ్యక్షులు అడ్డకట్ల రాజన్న లు ఒక ప్రకటనలో తెలిపారు పరమ పవిత్రమైన ఈ ఏకాదశి రోజున పండగ లతోపాటు ఆధ్యాత్మిక చింతన ప్రారంభించేయడం వల్ల ముఖ్యంగా వైష్ణవాలయాల్లో ఈ పర్వదినాన్ని అత్యంత పవిత్రంగా భక్తులు భావిస్తారని అన్నారు. పర్వదినాన్ని పురస్కరించుకునిశనివారం ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని అనంతరం సాయంత్రం 7:00 గంటలకు అత్యంత వైభవంగా సామూహికంగా "విష్ణు సహస్ర నామ పారాయణం" నిర్వహించబడుతుందని పురోహితులు నరసింహ మూర్తి తెలిపారు పారాయణం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కరుణాకటాక్షాలకు పాత్రులు అవ్వాలని కోరారు

# రాహుల్ గాంధీ అరెస్టు, విద్యార్థులపై లాఠీచార్జికి నిరసనగా కాంగ్రెస్ రాస్తారోకో

## నీట్ పేపర్ లీక్‌పై కేంద్ర విద్యాశాఖ మంత్రిని బర్తరఫ్ చేయాలని డిమాండ్



**ఆసిఫాబాద్, జూలై 22 ప్రజా జ్యోతి** రాహుల్ గాంధీ అరెస్టును, నీట్ పేపర్ లీక్‌పై నిరసన తెలుపుతున్న విద్యార్థులపై ఢిల్లీలో జరిగిన లాఠీచార్జీని ఖండిస్తూ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఆసిఫాబాద్ పట్టణంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నాయకులు, కార్యకర్తలు కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకుని శాంతియుత నిరసన చేపట్టారు. అనంతరం గాంధీ చౌరస్తా నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ, నీట్ ప్రశ్నపత్రాల లీక్‌కు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను వెంటనే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. లీక్ ఘటనతో విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతిన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. లీక్‌కు బాధ్యులైన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జీ చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆమె అన్నారు. ప్రశ్నించే గొంతులను అణచివేయడం రాజ్యాంగ విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. నిరసన కార్యక్రమంలో ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అజ్మీర శ్యామ్ నాయక్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల మంగ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అబ్దుల్లా, సర్పంచ్ సంఘం అధ్యక్షుడు టేకం గంగారాం, మాజీ ఎంపీపీ బాలేష్ గౌడ్, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# బంబారాలో ఫుట్ బ్రిడ్జి కోసం సీపీఐ పోరాటం

**ఎస్పీ, ఆర్డీవోకు వినతిపత్రం**



**వాంకిడి, జూలై 22 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం బంబారా గ్రామపంచాయతీ పరిధిలోని జాతీయ రహదారిపై ఫుట్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టే వరకు సీపీఐ ఆధ్వర్యంలో నిరంతర పోరాటాలు కొనసాగిస్తామని ఆ పార్టీ నాయకులు హెచ్చరించారు. ఈ మేరకు సోమవారం సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ నితిక పంత్, ఆర్డీవో కార్యాలయ ఏవో దుర్గం శ్రావణ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. జాతీయ రహదారి నిర్మాణం కారణంగా విద్యార్థులు, గ్రామస్థులు రహదారి దాటేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రమాదాలు పెరుగుతున్నాయని వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రజల భద్రత దృష్ట్యా వెంటనే ఫుట్ బ్రిడ్జి, బస్ షెల్టర్, రహదారి మధ్యలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీపీఐ కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి ఆత్మకూరి చిరంజీవి మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం దశలవారీ ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. "సమస్య చిన్నదైనా, పెద్దదైనా పోరాటమే మార్గం" అనే స్ఫూర్తితో ప్రజలందరూ ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బోయిరె ప్రకాష్, మండల కార్యదర్శి కొదురుపాక మహేష్, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు పిప్పిరి వెంకటేష్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వర్కులు రాకేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఇన్‌చార్జి ఇటాంకర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# వాంకిడిలో వర్షవాస్ కమిటీ ఏర్పాటు

**జేత్వాన్ బుద్ధ విహార్‌లో మూడు నెలల వర్షవాస్ కార్యక్రమం**

**సావిత్రిబాయి పూలే, రమాబాయి, భీమాబాయి జీవిత చరిత్రల గ్రంథ పఠనం**

**నూతన కమిటీ సభ్యులకు ఘన సన్మానం**



**ఆసిఫాబాద్ జూలై 22 ప్రజా జ్యోతి** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో నిర్వహిస్తున్న మూడు నెలల వర్షవాస్ కార్యక్రమం కోసం వర్షవాస్ కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ అధ్యక్షుడిగా దుర్గం శ్యామ్‌రావు, ప్రధాన కార్యదర్శిగా సీహెచ్ ఉపేందర్, కోశాధికారిగా దుర్గం దీపక్, గ్రంథ పఠనకర్తగా కొబ్రగడే కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అశోక్ మహుల్కర్, మండల అధ్యక్షుడు దుర్గం దుర్గాజీ, సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం సందీప్ సన్మానించారు. ఈ ఏడాది వర్షవాస్ కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే, రమాబాయి, భీమాబాయి జీవిత చరిత్రలకు సంబంధించిన మూడు ప్రధాన గ్రంథాలను మూడు నెలల పాటు బుద్ధ విహార్‌లో పఠించనున్నట్లు వారు తెలిపారు.

## విధి నిర్వహణలో ఆదర్శం

**: బి ఎల్ ఓ కమలాకర్ రెడ్డికి ఘన సత్కారం**



**నేరడిగొండ, జూలై 22 (ప్రజా జ్యోతి):** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా 100 శాతం నమోదు పూర్తి చేసి, మండలంలోనే తేజాపూర్ గ్రామాన్ని ప్రథమ స్థానంలో నిలిపిన బూత్ లెవల్ ఆఫీసర్ ( బి ఎల్ ఓ ) కమలాకర్ రెడ్డిని గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. బుధవారం తేజాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సింగర్ వసుంధర నవీన్, గ్రామస్తులతో కలిసి బి ఎల్ ఓ కమలాకర్ రెడ్డిని శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మరియు గ్రామ పెద్దలు మాట్లాడుతూ... ప్రభుత్వ సంక్షేమ, సవరణ కార్యక్రమాలను సమర్థవంతంగా పూర్తి చేయడంలో కమలాకర్ రెడ్డి చూపిన అంకితభావం, కృషి ఎంతో అభినందనీయమని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఇదే రకమైన సేవా భావంతో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు మరియు గ్రామస్థులు విశేషంగా పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్ ప్రారంభం

**నంది స్వచ్ఛంద సంస్థలను అభినందించిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్**



**ఖానాపూర్ జూలై 22 (ప్రజా జ్యోతి)** వాటర్ ప్లాంట్‌లు ఏర్పాటుచేసిన స్వచ్ఛంద సంస్థలు నంది ఫౌండేషన్‌లో ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అభినందించారు బుధవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా తో కలిసి నంది ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో నంది ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటువంటి శుద్ధ జల కేంద్రాలను నెలకొల్పడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ ఆర్ఓ ప్లాంట్‌లో ఐయోనైజేషన్ వంటి అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానంతో విభిన్న దశలలో నీటిని శుద్ధి చేస్తున్నారని తెలిపారు. స్థానిక ప్రజలకు స్మార్ట్ కార్డుల ద్వారా 20 లీటర్ల క్యాన్లలో రక్షిత మంచినీరు సులభంగా అందుబాటులోకి రానుందని చెప్పారు. కేవలం బోరు నీటిని శుద్ధి చేయడమే కాకుండా, ప్లాంట్ నుండి వచ్చే వ్యర్థ నీటిని సమీపంలోని ప్రభుత్వ వసతి గృహాల వినియోగానికి మళ్లించడం ఎంతో మంచి పరిణామమని ప్రశంసించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు రైతులకు ఎంతగానో మేలు చేస్తాయని, రాబోయే 20 నుండి 30 రోజుల వరకు పంటలకు నీటి కొరత ఉండదని హర్షం వ్యక్తం చేశారు. అయితే వర్షాల అనంతరం ఎండలు కాసే అవకాశం ఉన్నందున డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రజలంతా ముందస్తు జాగ్రత్తగా ప్రతి శుక్రవారం తప్పనిసరిగా "డ్రై డే" పాటించాలని, ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నంది ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థల సంబంధికులు తదితరులు పాల్గొన్నారు

# బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన వ్యక్తికి రూ.15 వేల జరిమానా

మట్కా నిర్వహిస్తున్న వ్యక్తి పై కఠిన చర్యలు

బైండోవర్‌లో ఉన్నవారు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

వన్టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్




**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 22, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ పట్టణానికి చెం దిన నిందితుడు రాయి సునీ ల్ కుమార్ అనే వ్యక్తి గతం లో మట్కా కేసు లో నింది తుడుగా ఉన్న సందర్భంలో అతనిని బైండోవర్ చేయ డంతో నిబంధనలు ఉల్లం ఘించి మళ్లీ మట్కా కేసులో పట్టుబడ్డాడు. బైండోవర్ ని బంధనలను ఉల్లంఘించి తి రిగి అదే తరహా నేరానికి పా ల్పడినట్లు గుర్తించిన ఆది లాబాద్ వన్ టౌన్ పోలీసులు అతనిపై చర్యలు చేపట్టి, బైండోవర్ నిబంధనల ఉల్లంఘనకు సంబంధించి ఆదిలాబాద్ అర్బన్ తహసీ ల్దార్ (ఎంఆర్ఓ) కార్యాల యానికి నివేదిక పంపారు. దీనిపై విచారణ అనంతరం సంబంధిత నిందితుడికి అర్బన్ తహసీల్దార్ శ్రీనివాస్ రూ. 15,000 జరిమానా విధించగా, ఆ మొత్తాన్ని చె ల్లించినట్లు ఆదిలాబాద్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, బైండోవర్‌లో ఉన్న వ్యక్తులు నిబంధనలను తప్పని సరిగా పాటించాలని, వాటిని ఉల్లంఘించి మళ్లీ నేరాల కు పాల్పడితే జైలు శిక్షతో పాటు భారీ జరిమానా కూ డా విధించబడుతుందని హె చ్చరించారు. ప్రజలు శాంతి భద్రతలకు భంగం కలిగించే లేదా చట్టవిరుద్ధ కార్యకలా పాలకు పాల్పడకుండా బా ధ్యతాయుతంగా వ్యవహ రించాలని సూచించారు.

# ఉట్నూర్ శాంతినగర్‌లో 'వజ్రం ప్యూర్ ఫైర్' శుద్ధ జల కేంద్రంప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 22, (ప్రజా జ్యోతి)** గ్రామీణ ప్రాంత ప్రజలకు స్వ చ్ఛమైన, సురక్షితమైన తా గునీటిని అందించడమే ల క్ష్యంగా ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు ముందు కు రావడం అభినందనీయ మని జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. బుధవారం ఉ ట్నూర్ మండలంలోని శాంతినగర్‌లో 'నంది ఫౌండేషన్' ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "వజ్రం ప్యూర్ ఫైర్" శుద్ధజల కేంద్రాన్ని ఆయన స్థానిక ఎమ్మెల్యే వెద్మ బొజ్జు తో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యా ప్తంగా పలు ప్రాంతాల్లో నంది ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటువంటి శు ద్ధ జల కేంద్రాలను నెలకొల్పడం ప్రశంసనీ యమని పేర్కొన్నారు. ఈ ఆర్ఓ ప్లాంట్‌లో ఐయోనైజే షన్ వంటి అత్యుత్తమ సాం కేతిక పరిజ్ఞానంతో విభిన్న దశలలో నీటిని శుద్ధి చేస్తు న్నారని తెలిపారు. స్థానిక ప్రజలకు స్మార్ట్ కార్డుల ద్వారా 20 లీటర్ల క్యాన్లలో రక్షిత మంచినీరు సులభంగా అందుబాటులోకి రానుందని చె ప్పారు. కేవలం బోరు నీటిని శుద్ధి చేయడమే కాకుండా, ప్లాంట్ నుండి వచ్చే వ్యర్థ నీ టిని సమీపంలోని ప్రభుత్వ వసతి గృహాల వినియోగాని కి మళ్లించడం ఎంతో మంచి పరిణామమని ప్రశంసించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు రైతులకు ఎంతగానో మేలు చేస్తా యని, రాబోయే 20 నుండి 30 రోజుల వరకు పంటలకు నీటి కొరత ఉండదని హర్షం వ్యక్తం చేశారు. అయితే వ ర్షాల అనంతరం ఎండలు కా సే అవకాశం ఉన్నందున డెం గ్యూ, చికెన్ గున్యా, మలేరి యా వంటి సీజనల్ వ్యాధు లు ప్రబలే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రజలంతా ముందస్తు జాగ్రత్తగా ప్రతి శు క్రవారం తప్పనిసరిగా "డ్రై డే" పాటించాలని, ఇళ్ల పరి సరాల్లో నీరు నిల్వ లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈ శుద్ధ జల కేంద్రం దీర్ఘకాలం ప్రజలకు ఉపయోగ పడేలా స్థానిక ప్రజలు, అధికారులు బాధ్య తాయుతంగా నిర్వహణ బా ధ్యతలను చూడాలని ఆయ న పిలుపునిచ్చారు. ఈ కా ర్యక్రమం లో ఏఎస్పీ ఋత్విక్ సాయి కోటే, ఎంపీడీఓ రాయిస్ ఉద్దీన్, నంది ఫౌండేష న్ ప్రతినిధులు, స్థానిక స ర్పంచ్ అనిత, మహిళా సమాఖ్య సభ్యులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొ న్నారు.

# కల్యాణ లక్ష్మీచెక్కులు పంపిణీ



**కేరమెరి జూలై 22,ప్రజా జ్యోతి** కెరమెరి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు మంజూరైనా కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మీ గారు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ పథకం నిరుపేదలకు వరంలాంటిదని అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కల్యాణ లక్ష్మీ చెక్కుతో పాటు తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడి రెండునర సంవత్సరాలు అవుతున్న ఇచ్చిన హామీ ప్రకారం ఇంకా తులం బంగారం ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. ఆడ బిడ్డలను సర్కారు మోసం చేస్తుందని ఆరోపించారు. కార్యక్రమంలో కెరమెరి సర్పంచ్ పెందోర్ ఆనందరావు, మాజీ ఎంపీపీ పెందోర్ మోతీరాం, తహసీల్దార్ నాగార్జున, డిప్యూటీ తహసీల్దార్ సంతోష్, నాయకులు యునుష్, దందు, రిజ్వాన్, సిడం ధర్ము, అరుణ్, రాంచందర్ కార్యకర్తలు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ ఆడిట్



**బోథ్, జూలై 22 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ జూనియర్ కాలేజ్ లో బుధవారం సత్యనారాయణ ఆధ్వర్యంలో సమగ్ర శిక్ష సమితి సామాజిక తనిఖీ నిర్వహించారు. ముఖ్యంగా పాఠశాల ఆవరణ మధ్యాహ్న భోజన పథకాన్ని తరగతి గదులను పాఠశాల గ్రాంట్స్ ను పరిశీలించారు.అలాగే ఎస్ ఎమ్ సి సిబ్బందితో పాటుగా పోషకులతో సమావేశం అయ్యారు.హాస్టల్ సిబ్బంది విద్యార్థులతో మాట్లాడి అక్కడి వసతులలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సి పాల్ డాక్టర్ ఎస్ అనురాధ,అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మెన్ శోభా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తెలంగాణ రక్షణ సేన పార్టీ (టీఆర్ఎస్)లో పలువురు మండల యువకులు చేరారు.



**తాండూర్ జూలై 22 ప్రజాజ్యోతి** బుధవారం తాండూర్ మండల ఇంచార్జ్ గంధం మల్లేష్ ఆధ్వర్యంలో మండలానికి చెందిన యువకులను బెల్లంపల్లి పార్టీ ఇంచార్జ్ బోడ జనార్ధన్ తాండూర్ మండల కేంద్రంలో వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మండల ఇంచార్జ్‌గా గంధం మల్లేష్ ను మండల యూత్ కమిటీ ఇంచార్జ్‌గా దాసరి రుత్విక్ గౌడ్ ను నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గంధం మల్లేష్ మాట్లాడుతూ మండల ఇన్చార్జిగా రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన దుర్గం సందీప్‌కు ఘన సన్మానం



**ఆసిఫాబాద్ జూలై 22 ప్రజా జ్యోతి** రాష్ట్ర సమతా సైనిక దళ్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఆసిఫాబాద్ జిల్లా సమతా సైనిక దళ్ అధ్యక్షుడు దుర్గం సందీప్కు వాంకిడి మండల కేంద్రంలో జేత్వాన్ భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అశోక్ మహుల్కర్ మాట్లాడుతూ జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి ఎదిగి కీలక బాధ్యతలు చేపట్టిన సందీప్‌ను అభినందించారు. సమాజంలో విద్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనకు కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ మండల అధ్యక్షుడు దుర్గం దుర్గాజి, సమాజ అధ్యక్షుడు రాజేశ్వర్, బౌద్ధ ఉపాసకులు పాండుజి జాడే, అంబేద్కర్ సంఘం నాయకులు విఠల్, విలాస్, ప్రేమసాగర్, సమతా సైనిక దళ్ నాయకులు దుర్గం మనోజ్, బిక్షపతి, రమేష్, ఉపేంద్ర, అన్నారావు, విద్యాసాగర్, ఎస్వంత్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణకు భారీగా రియల్ ఆదాయం

**హైదరాబాద్ :** భారతదేశంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న రియల్ ఎస్టేట్ మార్కెట్లలో హైదరాబాద్ తన అగ్రస్థానాన్ని మరోసారి నిలబెట్టుకుంది. 2026 ఏడాది మొదటి అర్ధభాగంలో నగరంలో ఇళ్లు, ప్లాట్ల కొనుగోళ్లు ఊహించని రీతిలో పుంజుకున్నాయి. తాజా గణాంకాల ప్రకారం.. ఈ ఆరు నెలల కాలంలో హైదరాబాద్ వ్యాప్తంగా మొత్తం 37,992 ప్రాపర్టీ రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయి. గత ఏడాది ఇదే కాలంలో నమోదైన 36,213 రిజిస్ట్రేషన్లతో పోలిస్తే ఇది గణనీయమైన వృద్ధిని సూచిస్తోంది. ఐటీ రంగ విస్తరణ, మౌలిక వసతుల కల్పన వంటి సానుకూల అంశాలు నగర రియాల్టీకి మరింత బూస్ట్ ఇచ్చాయి.ఈ రిజిస్ట్రేషన్ల జోరుతో తెలంగాణ రాష్ట్ర ఖజానాకు భారీగా ఆదాయం సమకూరింది. గత ఆరు నెలల్లో రియల్ ఎస్టేట్ రిజిస్ట్రేషన్ల ద్వారా ప్రభుత్వానికి ఏకంగా 4,118 కోట్ల ఆదాయం లభించింది. గత ఏడాది వసూలైన రాబడితో పోలిస్తే ఇది ఏకంగా 52 శాతం అద్భుతమైన వృద్ధిని నమోదు చేయడం విశేషం. జూన్ నెలలో ప్రభుత్వం భూముల ప్రభుత్వ విలువల సవరణ చేపట్టబోతుందనే ముందస్తు అంచనాలతో, మే నెలలోనే అత్యధిక సంఖ్యలో కొనుగోలుదారులు తమ రిజిస్ట్రేషన్లను ముగించుకోవడం కూడా ఈ ఆదాయ విప్లవానికి ఒక ప్రధాన కారణమైంది.నెలవారీ విశ్లేషణను పరిశీలిస్తే.. మే 2026 నెల మార్కెట్ చరిత్రలోనే అత్యంత కీలకమైన మైలురాయిగా నిలిచింది. ఈ ఒక్క నెలలోనే ఏకంగా 8,344 రిజిస్ట్రేషన్లు జరిగాయి, ఇది గత ఏడాదితో పోలిస్తే 33 శాతం కంటే ఎక్కువ వృద్ధి. అయితే, మే నెలలో ముందస్తుగా రిజిస్ట్రేషన్లు ఎక్కువగా జరగడం , జూన్ 5 నుండి కొత్త రిజిస్ట్రేషన్ విలువలు అమలులోకి రావడంతో.. జూన్ నెలలో మార్కెట్ స్వల్పంగా నెమ్మదించింది. గత ఏడాది జూన్‌లో 6,391 రిజిస్ట్రేషన్లు జరగ్గా, ఈ ఏడాది జూన్ నాటికి అది స్వల్పంగా తగ్గి 5,560 కి చేరింది.ఈ నివేదికలో గమనించాల్సిన మరో ఆసక్తికరమైన అంశం ఏమిటంటే.. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ ఇప్పుడు ప్రీమియం హౌసింగ్ వైపు వేగంగా మళ్లుతోంది. మొత్తం మార్కెట్ వాటాలో ఈ కేటగిరీ ఇళ్లే ఏకంగా 26 శాతం వాటాను కైవసం చేసుకున్నాయి. మరోవైపు, ఒకప్పుడు మార్కెట్‌ను శాసించిన ?25 లక్షల లోపు ఉండే బడ్జెట్ ఇళ్లు , ప్లాట్ల కొనుగోళ్లు క్రమంగా క్షీణించడం.. హైదరాబాద్ కొనుగోలుదారుల మారుతున్న ప్రాధాన్యతలను , పెరిగిన కొనుగోలు శక్తిని స్పష్టం చేస్తోంది.

## హమ్మయ్య.. వానలు పడ్డాయ్...

**అదిలాబాద్ :** ఎట్టకేలకు వరుణుడు కాస్త కరుణించడంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రైతుల ముఖాల్లో మళ్లీ చిరునవ్వులు కనిపిస్తున్నాయి. గత కొన్ని రోజులుగా వర్షం జాడ లేక ఎండిపోతున్న పంటలను చూసి ఆందోళన చెందుతున్న రైతులకు తాజాగా కురిసిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షం పెద్ద ఊరటనిచ్చింది. ఎల్ నీనో ప్రభావంతో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు ఈ జల్లులు కొత్త ఆశలను నింపాయి.ఈ వానాకాలం ప్రారంభమైనప్పటి నుంచి జిల్లాలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవలేదు. అడపాదడపా కురిసిన చిరు జల్లులు కూడా సాధారణ వర్షపాతాన్ని నమోదు చేయలేకపోయాయి. దీంతో పంటలు ఎండిపోతాయనే భయంతో రైతులు తీవ్ర ఆందోళన చెందారు. ఒకవైపు పొలాల్లో తేమ పూర్తిగా తగ్గిపోగా, మరోవైపు వర్షం కోసం రైతులు కళ్లు కాయలు కాచే పరిస్థితి నెలకొంది. వరుణుడు కరుణించాలని జిల్లా వ్యాప్తంగా గ్రామాలు, పట్టణాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు కూడా

## మీసేవ కేంద్రాల్లో ఈడిఎం, తహసీల్దార్ తనిఖీ



**ఇచ్చోడ, జూలై 22, (ప్రజా జ్యోతి)** ఇచ్చోడ మండల కేంద్రంలోని కొండా ప్రసాద్, నికేష్ మీ సేవ కేంద్రాలను బుధవారం తహసీల్దార్ ఇమ్రాన్ ఖాన్, ఈడీఎం రవి సంయుక్తంగా తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా కేంద్రాల్లోని రికార్డు లు, స్టేషనరీని పరిశీలించి, పౌరులకు అందుతున్న సే వల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే దరఖాస్తుదారులతో మాట్లాడి సేవలకు సంబంధించిన పత్రాలను తనిఖీ చేశారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ మీసేవ కేంద్రాల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక రుసుములు వసూలు చేస్తే చట్టపరమైన చ ర్యలు తప్పవని హెచ్చరించారు. సిసిఎల్ఏ, ఇఎస్డి ఆదేశాల ప్రకారం ఇకపై పౌరులు గానీ, మీసేవ నిర్వా హకులు గానీ దరఖాస్తు ప త్రాలను తహసీల్దార్ కార్యా లయంలో సమర్పించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

# మళ్లీ నామినేటెడ్ లొల్లి



**నల్గొండ :** తెలంగాణలో అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు దాటినా.. కాంగ్రెస్ పార్టీలో నామినేటెడ్ పదవుల భర్తీ వ్యవహారం మాత్రం ఇంకా కొలిక్కి రాలేదు. గద్దెనెక్కిన కొత్తలోనే పదవులు లభిస్తాయని ఆశపడ్డ క్షేత్రస్థాయి నాయకులకు.. ఈ కాలయాపన మింగుడుపడటం లేదు. తాజాగా మరో 37 కార్పొరేషన్ ఛైర్మన్ల పదవీకాలం ముగియడంతో గాంధీభవన్ లో రాజకీయం మరింత వేడెక్కింది. పాతవారికి రెన్యువల్ ఇస్తారా లేక కొత్త ముఖాలకు అవకాశం కల్పిస్తారా అన్న ఉత్కంఠతో పాటు.. ఈ జాప్యానికి అసలు బాధ్యులెవరనే కోణంలో ఆరోపణలు, ప్రత్యారోపణలు వెల్లువెత్తుతున్నాయి. పదవుల భర్తీలో జరుగుతున్న జాప్యానికి పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ వైఖరే కారణమని పార్టీలోని ఒక వర్గం గట్టిగా భావిస్తోంది. పార్టీ తరపున ప్రభుత్వంపై సరైన ఒత్తిడి తేవడంలో, నిరంతర ఫాలోఅప్ చేయడంలో నాయకత్వం విఫలమైందన్నది వారి ప్రధాన ఆరోపణ. పదవుల కాలపరిమితి ముగిసి, రెన్యువల్స్‌పై స్పష్టత రావలసిన కీలక సమయంలో అధినేత అందుబాటులో లేకపోవడం వల్లే సమస్య చిక్కుముడిగా మారిందని గాంధీభవ వర్గాలు గుసగుసలాడుకుంటున్నాయి.అయితే, ఈ విమర్శలను పీసీసీ తీవ్రంగా ఖండిస్తోంది. పదవులు సాధించాక పార్టీని, క్షేత్రస్థాయి శ్రేణులను పట్టించుకోని వారికి మళ్లీ అవకాశం ఇచ్చేది లేదని మహేష్ గౌడ్ స్పష్టం చేయడమే ఈ అసంతృప్తికి అసలు కారణమని పీసీసీ వర్గాలు అంటున్నాయి. నామినేటెడ్ పదవి లభించిన తర్వాత కూడా పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి మాత్రమే రెన్యువల్స్ ఉంటాయని, పనిచేయని వారికి చెక్ పెట్టాలనే సీరియస్ నిర్ణయం వల్లే కొందరు కావాలనే ఆరోపణలు చేస్తున్నారని స్పష్టం చేస్తున్నాయి.ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ ఒకే మాటపై ఉన్నట్లు తెలుస్తోంది. నామినేటెడ్ పదవుల భర్తీలో పూర్తిస్థాయి పారదర్శకత, పనితీరు ఆధారంగానే ఎంపిక ఉండాలని భావిస్తున్నారు. అందుకోసం ఒక నయా ఫార్ములాను అమలు చేయాలని యోచిస్తున్నారు. సుదీర్ఘకాలంగా పదవుల కోసం ఎదురుచూస్తున్న కొత్త నాయకులతో ముందుగా ఖాళీగా ఉన్న కార్పొరేషన్ ఛైర్మన్ పోస్టులను భర్తీ చేయాలనుకుంటున్నారు. కొత్తవారి ఎంపిక పూర్తయిన రెండు నెలల తర్వాత మాత్రమే పాతవారి రెన్యువల్స్‌పై చర్చించనున్నారు. ఇలా చేయడం వల్ల ఏళ్లుగా పార్టీనే నమ్ముకున్న ద్వితీయ శ్రేణి నాయకులకు తక్షణ ఊరట లభిస్తుందని పార్టీ యోచిస్తోంది.ప్రస్తుతం తలెత్తిన చిక్కుముడిని విప్పేందుకు అధిష్టానం రంగంలోకి దిగుతోంది. ఈ వారంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్‌లు ప్రత్యేకంగా భేటీ కానున్నారు. ఈ కీలక సమావేశంలోనే నామినేటెడ్ పోస్టుల జాబితాపై తుది నిర్ణయం తీసుకునే అవకాశముంది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన తొలి రోజుల్లోనే నామినేటెడ్ పదవులను పూర్తిస్థాయిలో భర్తీ చేసి ఉంటే ఇప్పుడు ఈ గందరగోళం ఉండేది కాదనేది మెజారిటీ నాయకుల అభిప్రాయం. జరిగిందేదో జరిగిపోయినా.. ఇప్పటికైనా అధిష్టానం చొరవ తీసుకుని, నిజమైన కార్యకర్తలను గుర్తించి త్వరితగతిన పోస్టులను నింపాలని కాంగ్రెస్ శ్రేణులు కోరుతున్నాయి